

# విశ్వసూక్తము

## విశ్వశాంతి సమైక్యతా శంఖారావం

**సంపుటి : 9** **ఫిబ్రవరి - 2019** **సంచిక : 12**

వ్యవస్థాపక సంపాదకులు : **శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్**

ప్రధాన సంపాదకులు : **శ్రీ కె.వి.ఆర్. సూర్యారావు**

గౌరవ సంపాదకులు : **శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు, శ్రీ యమ్.వి. ఆర్. శాస్త్రి**

సంపాదక వర్గము : **శ్రీ కె. వెంకట శివయ్య, శ్రీ పి.ఆర్. రావు, శ్రీ కె.కె. గుప్త,**

**శ్రీ పి.వి. రమణరావు,** ఆంధ్రభూమి ప్రతినిధి

**ఈ సంచికలో ...**


| | |
|---|---|
| సంపాదకీయం | 13 |
| దివ్యసందేశలహరి | 15 |
| వేదాంతకథాస్రవంతి | 19 |
| కథాసూక్తము | 20 |
| విశ్వయోగి ఉవాచ | 21 |
| శ్రీ వాసుదేవానంద సరస్వతీ (టెంబే స్వామి) సద్గురు చరిత్ర | 22 |
| విశ్వహృదయార్చన | 34 |
| ఆత్మబంధువు | 38 |
| నిత్యజీవితములో ఆధ్యాత్మిక సాధన | 41 |
| గీతమంజరి | 43 |
| సత్యసాయి చరితామృతం | 44 |
| గాయత్రీ మంత్రము | 47 |
| 27-8-2018 నాడు వెస్టఫోర్డ్ సిఎటి ఇంటర్వ్యూ విశేషాలు | 49 |
| స్వామి విశ్వంజీ మహరాజ్ వారి జన్మదిన పండుగ వేడుకలు | 50 |


సంవత్సర చందా : రూ. 100/- మాసపత్రిక వెల : రూ. 10/-

Edited, Printed & Published by Sri K.V.R. Surya Rao on behalf
Viswamanava Samaikyata Samsat, Viswamandiram,
3rd Line, Krishnanagar, Guntur - 522 006. (A.P.) INDIA
from G - 2, Orchids, D.D.Colony, Hyderabad - 500 007
and Printed at Sri Lakshmi Graphics, 1-8-436, St No. 10, Chikkadpally,
Hyderabad-500 020. Ph : 040-6666 2976

12 ఫిబ్రవరి 2019న

నా జన్మదిన సందర్భంగా

**భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్** వారి

దివ్యాశీస్సులనర్థిస్తూ వారి పాద పద్మాలకు

వినమ్ర భక్తి పూర్ణ హృదయంతో

నమస్సుమాంజలులు సమర్పిస్తున్నాను

**శ్రీమతి ఆకుల కామేశ్వరి (అమ్మ)**

**భర్త శ్రీ ఆకుల కోటేశ్వరరావు**

**చి॥ ఆకుల వెంకట సురేశ్**

**(కుమారుడు)**

**చి॥సౌ॥ ఆకుల అర్చన**

**(కోడలు)**

**చి॥ ధనుష్**

**(మనుమడు)**

**చి॥సౌ॥ ఆకుల మాధురి**

**(కుమార్తె)**

**చి॥కవికొండల మధుబాబు**

**(అల్లుడు)**

**చి॥విశ్వరిషి**

**(మనుమడు)**

**చి॥ విశ్వశ్రీ అపురూప**

**(మనుమరాలు)**

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఓం శ్రీసాయిరాం గురుదేవదత్త

## విశ్వగురు పీఠాధిపతులు

# భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్ వారి 75వ జన్మదిన 'అమృతోత్సవ' వేడుకలు

## (విశ్వశాంతి సమైక్యతా దినోత్సవ వేడుకలు)

# శ్రీ ద్వాదశ కుండాత్మక శత చండీపూర్వక శ్రీ మహారుద్రయాగము

భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్ వారి **75**వ జన్మదినోత్సవ సందర్భంగా **22-02-2019** నుండి **05-03-2019** వరకు నిత్యము **విశ్వనగర్‌లో విశ్వశాంతి కొరకు గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అంకురార్పణ, మండపారాధన, సూర్యనమస్కారాలు, పవమానసూక్తపారాయణ, దుర్గా సప్తశతి (చండీ) పారాయణలు, రుద్రైకాదశినీ నవగ్రహ జపాలు, మహావిద్య పారాయణలు, ఆవాహితహోమములు, కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ** కార్యక్రమములతో పాటు సాంస్కృతిక కార్యక్రమములు, విశిష్ట వ్యక్తులకు సన్మానములు జరుపబడును. **మార్చి 5 విశ్వసమైక్యతా శాంతి దినము (Universal Integration and Peace Day)** గా స్వామీజీ ప్రకటించిన విషయము సువిదితమే.

**ఈ కార్యక్రమములలో ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు, ప్రత్యేక ఆహ్వానితులు వారి వారి సమయానుకూలముగా పాల్గొనెదరు.**

### మాననీయులు

**శ్రీ మండలి బుద్ధ ప్రసాద్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉపాధ్యక్షులు, **శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు, **శ్రీ సిద్ధా రాఘవరావు,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు, **శ్రీ జి.వి.జి. క్రిష్ణమూర్తి,**

భారత పూర్వ ఎలక్షన్ కమీషనర్, **శ్రీ ఎ. శంకర నారాయణ,** హైకోర్టు జడ్జి (రిటైర్డ్), **శ్రీ టి. యోగానంద్,** ఐ.పి.ఎస్., **శ్రీ డి. కోటేశ్వరరావు,** డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ, **శ్రీ వై.టి. నాయుడు,** అడిషనల్ ఎస్‌పి, గుంటూరు అర్బన్, **శ్రీ జె. భాస్కరరావు,** జాయింట్ డైరెక్టర్, ఎసిబి, ఎపి.

**22-02-2019 నుండి 05-03-2019 వరకు** ప్రతిరోజు ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు **జపాలు, పారాయణలు, సూర్య నమస్కారాలు, మండప పూజలు, పవమానసూక్త పారాయణలు, రుద్రైకాదశినీ సుందరకాండ పారాయణములు** జరుగును.

**మధ్యాహ్నం 1.30 గంట నుండి సాయంత్రం 5.00 గంటల వరకు గణపతి, సుదర్శనహోమములు, వారాహి, భగళాముఖీ వటుకభైరవ, ప్రత్యంగిర, రాజశ్యామల హోమాలు, 12 హవన కుండములలో దుర్గా సప్తశతి హోమము, (చండీ) హోమము, రుద్ర హోమము, సూర్య హోమము, నవగ్రహ హోమములు** జరుగును.

**సాయంత్రం 5.30 గంటల నుండి 6.30 గంటల వరకు కమలాలయ దుర్గామంత్ర సంపుటిత శ్రీసూక్తవిధాన లలితా సహస్రనామ కుంకుమార్చనలు, నీరాజనం, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ** జరుగును.

**ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమములు జరుగును.**

## ఈ కార్యక్రమములలో ప్రత్యేక ఆకర్షణలు

**22-02-2019 'సంకటహర చతుర్థి'** సందర్భంగా కల్పవృక్ష వరసిద్ధి వినాయకునికి 108 కలశములతో అభిషేకము, పూజ.

**23-02-2019** నాడు **75 మంది సువాసినులకు పూజ.**

**24-02-2019 షష్ఠి** సందర్భంగా **విశ్వకుండలినీ శ్రీనివాస సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 108 కలశములతో అభిషేకము, పూజ.**

**సమయానుకూలముగా 75 మంది వేదపండితులతో వేదసభ, తదనంతరము వేదపండితులకు సత్కారము నిర్వహించబడును.**

**02-03-2019 ఏకాదశి** సందర్భంగా సాయంత్రం 4.00 గంటల నుండి సహస్ర జ్యోతిర్లింగార్చన జరుగును. సాయంత్రం 6.30 గంటలకు పుస్తక

ఆవిష్కరణలు శ్రీ విశ్వగురుచరిత్ర, అనురాగలహరి మరియు **శ్రీమతి విజయ & శ్రీ కళ్యాణ్ రాం గుంటూరి** వారు రచించిన 'Divine Glory'. **శ్రీ వై. శ్రీనివాసయాదవ్** గారి **విశ్వ సంస్తుతి, శ్రీమతి కౌటురి గాయత్రి** గారి **అమృతోత్సవం** భక్తిగీతాల సిడిల ఆవిష్కరణ.

**03-03-2019** నాడు **శ్రీమతి కొచ్చెర్ల కోట రమ** గారి శిష్యబృందంచే **కర్ణాటక సంగీత విభావరి** సాయంత్రం 5.00 గంటల నుండి

**04-03-2019 మహాశివరాత్రి** సందర్భంగా **ఉదయం 6.00 గంటల నుండి మరుసటిరోజు ఉదయం 6.00 గంటల వరకు అష్టయామ పూజలు, రాత్రి 9.00 గంటలకు శత చండీపూర్వక శ్రీ మహారుద్రయాగ మహా పూర్ణాహుతి.**

**సాయంత్రం 6.30 గంటల నుండి స్వరనిధి, స్వరసమ్రాట్, స్వర వీణాపాణి (వి.ఎస్.వి. రమణమూర్తి) హైదరాబాద్ వారిచే "అపూర్వ సప్తస్వర అవధానం"** (ఇచ్చిన సాహిత్యానికి కోరిన రాగంలో వెంటనే స్వరపరచి పాడడం).

**05-03-2019 స్వామి వారి జన్మదినం సందర్భంగా ఆయుష్హోమం, ధన్వంతరీ హోమం, మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి, విశ్వ దత్త వ్రతములు, స్వామివారికి అవభృథస్నానం, తీర్థప్రసాద** వితరణ.

**మార్చి 5, 2019 సాయంత్రం 6.30 గంటలకు - జన్మదిన సందేశ సభ మరియు విమ్స్ మాతా శిశు సంరక్షణ వైద్యశాల వార్షికోత్సవ సభ.**

**రాత్రి 8.30 గంటలకు - భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ వారి ఆశీఃపూర్వక జన్మదిన సందేశం.**

**సర్వ పూజా కార్యక్రమములు ఆచార్య సర్వోపద్రష్ట శ్రీవిద్యోపాసక బ్రహ్మశ్రీ కూనపులి సుబ్రహ్మణ్య శర్మ (ఫణి) గారి ఆధ్వర్యంలో నిర్వహింపబడును.**

భక్తులందరు ఈ కార్యక్రమములలో పాల్గొని గురుదేవుల ఆశీస్సులను పొందగలరని ఆకాంక్షిస్తున్నాము.

తేది : 11-02-2019
విశ్వమందిరం
గుంటూరు

**శ్రీ ఆకుల కోటేశ్వరరావు**
కన్వీనర్, విశ్వమానవ సమైక్యతా సంసత్, &
ఛైర్మన్ విమ్స్ మరియు విశ్వకుటుంబ సభ్యులు

## భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్
## వారి 75వ జన్మదిన 'అమృతోత్సవ'
## ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**22-02-2019 నుండి 05-03-2019 వరకు జరుగు ఆధ్యాత్మిక కార్యక్రమమాలలో ఆధ్యాత్మిక విశిష్ట అతిథులు వారి వారి సమయాను కూలముగా పాల్గొనెదరు.**

**పూజ్యశ్రీ శ్రీధరస్వామి,** ముక్కామల, పశ్చిమగోదావరి జిల్లా.

**శ్రీ కె. ఈశ్వర్,** సెక్రటరీ, శ్రీశుకబ్రహ్మాశ్రమము, శ్రీకాళహస్తి

**26.02.2019 మంగళవారం** ఉదయం 9.00 గంటలకు **శ్రీ లలితా పారాయణం**, అరండల్‌పేట, గుంటూరు **బృందావన క్షేత్ర, మహిళా మండలి** వారిచే.

**27.02.2019 బుధవారం** ఉదయం 9.00 గంటలకు **శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ**, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు **శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి మహిళా మండలి** వారిచే.

**28.02.2019 గురువారం** ఉదయం 8.00 గంటల నుండి **హనుమాన్ చాలీసా పారాయణం**, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు **శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి మహిళా మండలి** వారిచే.

**28.2.2019 గురువారం** రాత్రి 7.00 గంటలకు **"కోలాటం"** అరండల్‌పేట, గుంటూరు **బృందావన క్షేత్ర, మహిళా మండలి** వారిచే.

# జన్మదిన సందేశ సభ మరియు విమ్స్ మాతా శిశు సంరక్షణ వైద్యశాల వార్షికోత్సవ సభ

**మార్చి 5, 2019 సాయంత్రం 6.30 గంటల నుండి**

**సభా నిర్వహణ : శ్రీ పి.వి.కె. రమణ ప్రసాద్**

**విశిష్ట అతిథులు : డా॥ యాస్మిన్,** ఎం.బి.బి.ఎస్., జిల్లా మెడికల్ & హెల్త్ ఆఫీసర్, గుంటూరు. **డా॥ డి.ఎస్. రాజునాయుడు,** ఎండి (ఆర్‌టి), సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటలు, గుంటూరు.

## 'విమ్స్ ' శాశ్వత గౌరవ చైర్మన్ మాన్యశ్రీ డా॥ ఎ,పి.జె. అబ్దుల్‌కలాం గారి దివ్యస్మృతితో స్వామీజీ దివ్యహస్తాల మీదుగా సన్మానం పొందే వైద్యులు

**డా॥ నోరి దత్తాత్రేయుడు,** ఛైర్మన్, ఇంటర్నేషనల్ అడ్వైజరి బోర్డు, అమెరికా

**డా॥ బి. సోమరాజు,** ఛైర్మన్, నేషనల్ అడ్వైజరి బోర్డు, హైదరాబాద్

**డా॥ మాధురి ఆకుల,** సియాటిల్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అమెరికా

**డా॥ వి.వి. సుబ్బారావు,** పద్మావతి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు

**డా॥ వి.యస్. పద్మావతి,** పద్మావతి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు

**డా॥ కె. దత్తాత్రేయ శాస్త్రి,** ఫిజిషియన్, రిటైర్డ్ రీజినల్ డైరెక్టర్, మెడికల్ సర్వీస్

**డా॥ రంగారావు,** రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్, విమ్స్, చినకొండ్రుపాడు

**డా॥ రాజ రాజేశ్వరి,** రిటైర్డ్ ప్రొఫెసర్, గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు

**డా॥ కె.ఎల్. ప్రకాశ్ చంద్ర,** అసోసియేట్ ప్రొఫెసర్, సిబార్ డెంటల్ కాలేజి

**డా॥ ఎన్. పేరయ్య,** రిటైర్డ్ ప్రొఫెసర్, పిడియాట్రిక్స్, గుంటూరు

**డా॥ జి. సూర్యప్రకాష్,** కార్డియాలజిస్ట్ & డైరెక్టర్, కేర్ హాస్పిటల్, హైదరాబాద్

**డా॥ జి.ఆర్. శ్రీనివాసరావు,** గాస్ట్రో ఎంటరాలజిస్ట్, యశోద హాస్పిటల్ & **శ్రీమతి సుమన,** (న్యూట్రిషనిస్ట్), హైదరాబాద్

డా॥ **శ్రీధర్,** ఆప్తల్మాలజిస్ట్, గుంటూరు

డా॥ **ప్రసాదరావు,** ఆప్తల్మాలజిస్ట్, గుంటూరు

డా॥ **ఫణిరాజకుమారి,** ఆప్తల్మాలజిస్ట్, గుంటూరు

డా॥ **శివకుమార్,** కార్డియాలజిస్ట్, పొన్నూరు

డా॥ **సూర్యనారాయణ,** చెస్ట్ ఫిజిషియన్, చెన్నై

డా॥ **యు. రామకృష్ణ,** చెస్ట్ ఫిజిషియన్ (జాయింట్ సిఇఒ, ఆరోగ్యశ్రీ, టి.ఎస్.)

డా॥ **రాజశేఖర్,** పేథాలజిస్ట్, హైదరాబాద్

డా॥ **పద్మకుమారి,** గైనకాలజిస్ట్ & ఆబ్‌స్టెట్రిషియన్, హైదరాబాద్

డా॥ **జి. శ్రీనివాసరెడ్డి,** ఇఎన్‌టి స్పెషలిస్ట్, హైదరాబాద్

డా॥ **సి.హెచ్. భరద్వాజ్,** జనరల్ ఫిజిషియన్, గుంటూరు

డా॥ **పద్మజ** (మెడికల్ ఆఫీసర్, నరసరావుపేట)

డా॥ **కమలా జయరాం**

డా॥ **శ్రీరేఖ,** గైనకాలజిస్ట్ & ఆబ్‌స్టెట్రిషియన్, చెన్నై

డా॥ **రాజేశ్వరి యు** (Post Graduate in Medicine)

డా॥ **దీప్తి సి.హెచ్**


డా॥ **స్నిగ్ధ. జి**

డా॥ **ఐశ్వర్య**

డా॥ **మౌనిక**

మెడికో : **సాయి విశ్వంత్ గుల్ల**

**కన్సల్టెంట్స్ : డా ॥ మురళీ బాబురావు, డా॥ కె. శ్రీనివాసరెడ్డి, డా॥ చారి కె.ఎస్.ఎన్. డా॥ రాఘవశర్మ, డా॥ విజయ, డా॥ బయ్యా శ్రీనివాస్, డా॥ నరసింహమ్ సి. డా॥ లక్ష్మణస్వామి, డా॥ ఎం. గాంధి, డా॥ మీరాబాయి, డా॥ సి. పద్మావతి, డా॥ సి. సావిత్రి, డా॥ సి.కె. శర్మ, డా॥ సుశీల్ కుమార్, డా॥ రవిబాబు, డా॥ రఘురామ్ రెడ్డి, డా॥ శ్యామ్, డా॥ జగన్‌మోహన్, డా॥ ఇందిరాదేవి, డా॥ ఇందిరారెడ్డి సామల.**



"ఓం శ్రీసాయిరాం గురుదేవదత్త"

## విశ్వమానవ సమైక్యతా సంసత్

## VIMS - మాతాశిశు సంరక్షణాలయం

చినకోండ్రుపాడు - గుంటూరు

# శిశు ఆరోగ్య పరీక్షా శిబిరం

(12 సంవత్సరాల లోపు బాలబాలికలకు)

**ది.03-03-2019**

భగవాన్ **శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్‌వారి 75వ జన్మదిన** సందర్భంగా స్వామివారి దివ్య ఆశీస్సులతో విశ్వమానవ సమైక్యతా సంసత్ వారి VIMS మాతా శిశుసంరక్షణాలయంలో **ది.3-3-2019న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు,** 12 సం॥ వయసు లోపు బాలబాలికలందరికీ రక్తహీనత మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన ఆరోగ్యపరీక్షలు మరియు కంటిపరీక్షలు శిశువైద్య మరియు నేత్రవైద్య నిపుణులచే నిర్వహింపబడును. ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పేర్లు నమోదు చేసుకొనబడును.

ఈ అవకాశము కోండ్రుపాడు మరియు చుట్టుప్రక్కల గ్రామస్థులు అందరూ వినియోగించుకొని తమ పిల్లల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తగిన జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా తెలయజేయటమైనది.

ఇట్లు,

**విశ్వమానవ సమైక్యతా సంసత్ మరియు**
**విమ్స్-మాతాశిశుసంరక్షణాలయ సిబ్బంది**

| | | |
|---|---|---|
| శిబిరము తేదీ | : | **3-3-2019న** |
| సమయం | : | **ఉదయం 8 గం॥ నుండి 1 గం॥ వరకు** |
| నమోదు సమయం | : | **ఉదయం 7 గం॥ నుండి 9గం॥ వరకు** |
| స్థలము | : | **మాతాశిశుసంరక్షణాలయం విశ్వనగర్,** చినకొండ్రుపాడు |
| శిబిరము నిర్వహణ | : | **డా॥రవికాంత్,** M.D. |
| కంటిపరీక్షలు | : | **డా॥యన్.శ్రీధర్** M.S |
| | | **డా॥బి.ప్రసాదరావు** M.S |

# జ్ఞానసూక్తమ్



**అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వివశ్యతి ।**
**నాయం లోకోస్తి నపరో నసుఖంసంశయాత్మనః ॥**

**– భగవద్గీత అధ్యాయం 4, శ్లోకం 40**

ఏ విధమైన జ్ఞానాన్ని పొందాలన్నా ముఖ్యంగా కావలసినది శ్రద్ధ. భగవంతునికి సంబంధించిన జ్ఞానం పొందడానికి ఎంత శ్రద్ధ అవసరమో ఊహించుకోవలసిందే. శ్రద్ధ లేకపోవడంతో పాటు కొందరు ప్రతీ విషయాన్ని శంకిస్తూ ఉంటారు. అటువంటి వారికి భగవంతుని గురించిన జ్ఞానం లభ్యం కాదు. తత్కారణంగా వారు పతనం చెందుతారని, వారికి ఇహ పర సుఖాలు లభ్యం కావని శ్రీ కృష్ణ భగవానుడు పై భగవద్గీత శ్లోకంలో హెచ్చరిస్తున్నాడు.

చిన్నతనంలో విద్యార్థిగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు గురువులు పుస్తకం పఠించేటప్పుడు శ్రద్ధపెట్టి చదవమని బోధిస్తుంటారు. వారి మాటలను లెక్క చేయకపోవడం వల్ల పెద్ద అయిన తరువాత ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. అప్పుడు అమ్మ నాన్న మాటలను వినకపోవడం వల్ల ఇంత నష్ట పోయానని బాధపడం వల్ల ప్రయోజనం ఉండదు. పరమ గురువైన శ్రీ కృష్ణుడు అర్జునిని మాధ్యమంగా చేసుకొని అనేక విధాలుగా బోధించాడు. ఈ నాడు సద్గురువులు బోధిస్తున్న విషయాలను శ్రద్ధతో అలకించి తదనుగుణంగా నడుచుకున్నట్లైతే జీవితం సుఖమయమవుతుంది అన్న విషయం దీని నుండి గ్రహించాలి.

సంపాదకీయం

# సార్థకం

– పి.వి. రమణరావు

**"అతడి జీవితం సార్థకమైంది"** అని కొందరు అంటుంటారు ... అలాగే **'నా జీవితం సార్థకమైంద"**ని మరికొందరు అంటుంటారు. జీవితం సార్థకం కావడమేమిటి అన్న ప్రశ్న వేసుకుంటే జవాబు చాలా సులువే. ఒకవ్యక్తి తన జీవితాన్ని కేవలం తన కోసమో, తన ఉన్నతి కోసమో, తన కుటుంబం అభివృద్ధి కోసమో కాకుండా సమాజం కోసం వినియోగిస్తే ... అలాంటి వారి జీవితం సార్థకమైందని చెప్పుకోవచ్చు. భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ ఈ లోకాన్ని కాపాడేందుకు, లోకాన్ని సన్మార్గంలో నడిపేందుకు జన్మించిన వారు. ధర్మరక్షణకు, లోకరక్షణకు అవసరమైనప్పుడల్లా భువిపై జన్మిస్తుంటానని శ్రీకృష్ణ పరమాత్ముడు ద్వాపరయుగంలోనే లోకానికి చాటి చెప్పారు. ప్రపంచంలో భగవంతుడు ఏ రూపంలో జన్మిస్తుంటారో సాధారణ మనుషులు గుర్తించలేరు. అలా గుర్తించగలిగిన విచక్షణ కొందరికే ఉంటుంది. భగవంతుడు ఏ రూపంలో జన్మించినా అందరికీ ఆదర్శంగా జీవిస్తారు. మనిషి రూపంలో జన్మించిన తన జీవితాన్ని ఈ సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నదే భగవంతుడి సంకల్పం.

**పరోపకారాయ ఫలంతి వృక్షా**
**పరోపకారాయ వహంతి నద్యా**
**పరోపకారాయ దుహంతి గావహ**
**పరోపకారార్థం ఇదం శరీరం.**

హిందూధర్మం మనకు చెప్పిన ఈ అమృత వాక్కులు మన జీవితం ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నాయి ... చెట్లు ఇతరులకోసమే పళ్లను ఇస్తున్నాయి. నదులు జీవకోటి దాహార్తిని తీర్చేందుకు, పంటలకోసం ప్రవహిస్తున్నాయి, ఆవులు అందరికోసం పాలను ఇస్తున్నాయి ... అలాగే మన శరీరం కూడా ఇతరుల సేవ కోసం ఉపయోగపడాలి అన్నది ఈ శ్లోక అర్థం ... పరమార్థం.

ఎవరికి వారు ఒక ప్రశ్న వేసుకోవాల్సిన తరుణం ఇదే! మన వల్ల ఈ సమాజానికి ఏ విధంగా లాభం జరుగుతోంది? ఎంత మందికి సేవ చేస్తున్నాం? మన ఆదాయంలో ఎంత శాతం సమాజంలోని పీడిత ప్రజల కోసం

వినియోగిస్తున్నాం? మన కుటుంబ సంక్షేమమే తప్ప సమాజ శ్రేయస్సు కోసం పాటు పాడుతున్నామా? ఏదో ఒకరకమైన సాయం కోసం ఎదురు చూస్తున్న వారికి సాయం చేయగలుగుతున్నామా? అన్న ప్రశ్నలు వేసుకుంటే వచ్చే జవాబులకు కనీసం పాస్‌మార్కులైనా లభిస్తాయా? నీతిగా, నిజాయితీగా ఎవరికి వారు ఈ అంశాలపై ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రోజూ కనీసం రెండుపూటలా కడుపునిండా భోజనం చేయడం, శరీరాన్ని దాచుకునేందుకు అవసరమైన దుస్తులు ఉండటం, జీవించేందుకు నీడ (ఇల్లు). ఇవీ ప్రతి మనిషికి అవసరమైన కనీస అవసరాలు. ఈ ప్రపంచంలో ఈ మూడూ సక్రమంగా ఉన్నవారు సగం మంది కూడా లేరంటే అతిశయోక్తి కాదు. అవసరమైన విద్య ఎంత మందికి అందుబాటులో ఉంది? అవసరమైన వారికి వైద్యం అందుతోందా? అని ప్రశ్నించుకుంటే లేదనే సమాధానం చెప్పుకోవాల్సి ఉంటోంది. మనిషికి అవసరమైన ఈ ఐదు అవసరాలను కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని విశ్వంజీ మహరాజ్ చెబుతుంటారు.

చాలా సందర్భాలలో మనం అంటుంటాం ... 'ప్రభుత్వం ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని, కనీస అవసరాలను తీర్చడం లేదని". మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నాం. ప్రభుత్వమంటే బ్రహ్మపదార్థం ఏమీ కాదు. సమాజంలో ప్రతి ఒక్కరి అవసరం తీర్చడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఏళ్లు గడిచాయి. ఈనాటికీ పేదరికం విలయతాండవం చేస్తోంది ... చలికాలంలో కూడా రోడ్లపక్కనే చలికి వణుకుతూ జీవిస్తున్న వారు ఉన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నా వానలోనే నానుతూ జీవిస్తున్న వారు అనేకమంది ఉన్నారు. తిండి లేక పస్తులుంటున్న వారు కోట్ల మంది ఉన్నారు.

ఈ పరిస్థితిలో మార్పు రావలసిన అవసరం ఉంది. సమాజ వికాసానికి, సమాజ సంక్షేమానికి ప్రతి ఒక్కరూ నడుం కట్టాల్సిన తరుణం ఇదే. విశ్వంజీ మహరాజ్ జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వామి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, వారి బోధనలను తు.చ. తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకుని అమలు చేసేందుకు ఎవరికి వారే తమ మనస్సుల్లో ప్రతిజ్ఞ చేయాలి. సమాజ వికాసం కోసం పాటుపడేందుకు సాగుదాం.

# 30-9-2018 నాడు మెంఫిస్ లోని యూనిటి చర్చిలో స్వామి దివ్యసందేశం

దివ్యాత్మస్వరూపులారా,

ఇక్కడకు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. మీరంటే నాకు చాలా ఇష్టం. మీ అందరిని ప్రేమిస్తున్నాను. మీరు చాలా మంచి పని చేస్తున్నారు. భగవంతుడికి ప్రీతికరమైనది సమాజ సేవ. సమాజంలో అవసరమైన వారికి సేవచేయడం చాలా ముఖ్యం. అలా సేవ చేస్తే భగవంతుడు చాలా సంతోషిస్తాడు. ఆయనకు ఏమీ అక్కరలేదు. ప్రపంచంలో భూమిమీద తాను నిర్వర్తించవలసిన కార్యమును మనము చేయాలని ఆయన కోరుకుంటున్నాడు. మనం ఎల్లప్పుడు సిద్ధంగా వుండాలి. సమర్పణతో, భక్తితో, క్రమశిక్షణతో భగవంతునికి మనం విన్నవించుకోవాలి. 'పరమాత్మా మేము మీయొక్క కార్యమును నిర్వర్తించడానికి ఎప్పుడు సర్వసిద్ధంగా ఉన్నాము, ఈ భూమి మీద మీయొక్క కార్యమును నిర్వర్తించి మిమ్ములను సంతృప్తి పరుస్తాము.' జీసస్ క్రీస్తు యొక్క ప్రకటన నీవు నిన్ను ప్రేమించిన విధముగా నీ పొరుగువారిని ప్రేమించు' అన్నది నాకు చాలా ఇష్టం. మనలను మనం ఎలా ప్రేమిస్తామో అలానే మన పొరుగువారిని ప్రేమించ మని ఆయన మనలను అడుగుతున్నాడు. ఎవరికివారు తమను తాము ప్రేమిస్తారు అని అందరికి తెలుసు. తరవాత భార్యను, భర్తను, పిల్లలను ప్రేమిస్తారు. అదే విధంగా పొరుగు వారిని కూడా ప్రేమించాలి. 'నేను నీ హృదయంలో ఉన్నాను, పక్కవారి హృదయంలో ఉన్నాను, అంతటా ఉన్నాను' అని భగవంతుడు మనకు చెప్తున్నాడు. అందువలన మనం ప్రతి ఒక్కరిని ప్రేమించాలి. అది కనుక ఆచరించ గలిగితే అసూయ, ద్వేషం, క్రోధం, పగ, భాద, కొట్లాట మొదలైనవి ఏర్పడే అవకాశం ఉండదు. జీసస్ చెప్పిన దానిని ఆచరించమని భూమి మీద నివసించే ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రేమ, ప్రేమ, విశ్వమంతా ప్రేమమయం. సౌరకుటుంబం లోని గ్రహములన్ని నిర్ణీతమైన పద్ధతిలో తిరుగుతున్నాయి. సూర్యుడు తను తిరుగుతూ గ్రహములన్ని తన చుట్టూ తిరిగేలా ఏర్పాటు చేసాడు. భూమి మనలనందరిని తనవైపుకు

ఆకర్షిస్తున్నది. అదే భూమ్యాకర్షణ శక్తి (gravitational force). భూమాత అలా మనలను ఆకర్షించకపోతే మనం గాలిలో ఎగురుతూ ఉంటాము. ప్రేమ కారణంగానే ప్రకృతి సవ్యంగా సాగుతోంది. ప్రకృతియే పరమాత్మ. అమెరికాలో కొన్ని రాష్ట్రాల పేర్లు చూస్తే ప్రకృతిని ప్రేమిస్తున్న విధానం కనిపిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం ఆర్లెండో వెళ్ళాను. అప్పుడు తుఫాను కూడా వచ్చింది. అక్కడ ఒక కౌంటీ (జిల్లా) పేరు ఆరెంజ్ కౌంటి. నాకు చాలా ఆనందం కలిగింది. అక్కడి వారికి ప్రకృతి పట్ల ఉన్న ప్రేమ తెలుస్తున్నది. ఇండియాలో మహాలక్ష్మిని అష్టోత్తరశత నామాలతో ఆరాధిస్తారు. అందులో మొదటి నామం ప్రకృత్యైనమః. అంటే ఓ ప్రకృతిమాతా నీకు నమస్కారము చేస్తున్నాను అని అర్థం. అంటే ప్రకృతిని ఆరాధిస్తున్నాము, పూజిస్తున్నాము. ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి యొక్క ప్రథమ కర్తవ్యం. మనం ప్రకృతిని చెదరగొట్టకూడదు, జోక్యం చేసుకొనకూడదు.

ప్రకృతి పంచభూతముల సమ్మేళనం. భూమి, గాలి, అగ్ని, నీరు, ఆకాశముల కలయిక ప్రకృతి. అవి సరియైన పాళ్ళలో ఉండాలి. వాటి మధ్య సమతుల్యత లేకపోతే ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడతాయి. కాబట్టి మనం పంచ భూతములను కలుషితం చేయకూడదు. అందుకనే పంచభూతములను కలుషితం చేయవద్దని నేను అందరికి విజ్ఞప్తి చేసాను. వాటిని కలుషితపరిస్తే సమతుల్యత దెబ్బతిని తుఫానులు, సునామీలు, భూకంపం, అగ్నిపర్వతం వంటి ప్రకృతివైపరీత్యాలు ఏర్పడతాయి. 'నేను ఈ విశ్వమును నీ కొరకు సృష్టించాను, నా కార్యమును నిర్వర్తించడానికి నీకు జన్మనిచ్చాను. మంచి గురించి ఆలోచన చేయడానికి బుద్ధిని ఇచ్చాను. కాని నీవు ఏమి చేస్తున్నావు? నీ బుద్ధిని ఉపయోగించుటలేదు. గందరగోళం చెందుతున్నావు, ఇతరులను గందరగోళ పరుస్తున్నావు. ఆ విధంగా కలవరపడవద్దు. సమస్యను ఎదుర్కొనాలి. సమస్యలను ఆహ్వానించాలి. బుద్ధిని ఉపయోగించి ఆలోచన చేసి గాని, ఇతర మేధావులు, మిమ్ములను అభిమానించే వారు, సజ్జనుల యొక్క సహాయ సహకారములతో గాని సమస్యను పరిష్కరించుకోవాలి, మీరు జీవితంలో విజయం సాధించాలి. ఐకమత్యం మన బలం, మానవత్వం మన జీవితం. మనం ఐకమత్యమయితే

అద్భుతాలను సాధించవచ్చు. అదే నా యొక్క నినాదం. రండి, ఐక్యమవ్వండి. మనం మన కుటుంబం కోసం, మన దేశం కోసం సమైక్యమవుతున్నాము. భూమాత కోసం కూడా మనం సమైక్యం కావాలి. కాబట్టి సమైక్యమై ముందుకు సాగి విజయాన్ని పొందండి.

చివరగా బైబిల్ లోని కథ ఒకటి చెప్తాను. అది మీకు తెలిసుండవచ్చు. భగవంతుడు ఆడమ్, ఈవ్ లను సృష్టించి 'మీరు చిరంజీవులు, రోగభయం లేనివారు. కనిపించే ఆ చెట్టు అశాశ్వతమైనది, దాని ఫలములు అశాశ్వతమైనవి, ఆ ఫలములు మాత్రము తినవద్దు. వాటిని తింటే రోగము, మరణములు ప్రాప్తిస్తాయి' అని వారికి సూచన చేసాడు. వాళ్ళు సరేనని ఆ పళ్ళు తినమని చెప్పారు. ఆయన వెళ్ళిన తరవాత శాటన్ వచ్చి నేను మీ తండ్రిని, ఆ చెట్టు పళ్ళు చాలా తియ్యగా ఉంటాయి , తినండి' అని వాళ్ళతో అన్నాడు. ఇంతకు ముందు వచ్చిన ఆయన మా తండ్రి అని , ఆ చెట్టు పళ్ళు తినవద్దని చెప్పాడు, అందుకని తినము అని వాళ్ళు అన్నారు. కాని శాటన్ (మాయ) వాళ్ళకి అనేక విధములుగా నచ్చచెప్పడంతో వాళ్ళు భగవంతుడికి ఇచ్చిన మాట మర్చిపోయి ఆ పళ్ళు తిన్నారు. దానితో వాళ్ళు అశాశ్వతులయ్యారు, రోగము, మరణములు ప్రాప్తించాయి. ఈ కథ నాకు చాలా ఇష్టం. నిజంగా మనమంతా చిరంజీవులం అమృతపుత్రులం. కాని మాయ యొక్క మాటలకు ఆకర్షింపబడి రోగ మరణాలకు లోనయ్యాము, అసూయ, ద్వేషం, క్రోధం, కామం, మొదలైన గుణాలను సంప్రాప్తించుకున్నాము. నిజమో కాదో మీరే ఆలోచించుకోండి. మన జీవితాన్ని మనమే పాడు చేసుకుంటున్నాము. మన మనస్సును మనమే పాడు చేసుకుంటు న్నాము. మీ మనస్సును పాడుచేసుకోకండి. ఇతరులు మీతో వైరం పెంచుకునేలా చేయకండి. ప్రేమతో అందరిని కలుపుకోండి. ప్రేమతో దేనినైనా సాధించవచ్చు, ఎవరినైనా ఆకర్షించవచ్చు, ఎవరినైనా స్నేహితుడుగా చేసుకొనవచ్చు. అది ప్రేమయొక్క గొప్పతనం. అందుకనే భగవంతుడు మనలను, మన హృదయమును దివ్యప్రేమతో నింపమని కోరుతున్నాడు.' నీ హృదయమే నా నివాస స్థానము కాబట్టి నీ హృదయాన్ని దివ్యమైన ప్రేమతో నింపితే నేను నీకు మార్గదర్శనం చేస్తాను, నిన్ను సరియైన మార్గములో నడిపిస్తాను, నీకు రక్షణ కల్పిస్తాను' అని ఆయన చెప్తున్నాడు. మనం దానిని అనుసరించాలి.

నేను 2001 వ సంవత్సరంలో అమెరికా వచ్చినప్పుడు డాలరు నోటు వెనకవైపున ఉన్న వాక్యాన్ని చదివి చాలా ఆనందం పొందాను. In God we trust అని ఉంది. నాకు ఆనందంతో గంతులు వేయాలనిపించింది. అక్కడ ఉన్నవారు నా గురించి ఇంకోరకంగా అనుకుంటారని ఊరుకున్నాను. మనకు భగవంతుడు పైన నమ్మకం ఉంటే మనలను నడిపించడం, మార్గనిర్దేశనం చేయడం, రక్షించడం ఆయన బాధ్యత. ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు చాలామంది రాజకీయ నాయకులు ఏమవుతుందని అడిగారు. ఏమి కాదు అమెరికా ఆ సంక్షోభం నుండి బయటపడుతుంది అని చెప్పాను. ఏమయిందో మీకు తెలుసు. భగవంతుని నమ్మితే ఆయన రక్షిస్తాడు, నడిపిస్తాడు, దారి చూపుతాడు. కాబట్టి మనం భగవంతుని పైన నమ్మకం పెట్టుకోవాలి. ఆయన ఆశీస్సుల కొరకు నిరీక్షించాలి. అదే మనం భగవంతుడికి ఇచ్చే కానుక. ఇక్కడకు వస్తే నాకు విశ్వమందిరంకు వచ్చినట్లు ఉంటుంది. మనమందరం ఒకటే, ఒకే కుటుంబానికి చెందినవారం. మీరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా భూమి మీద నివసించే వారందరు ఒకే కుటుంబానికి చెందినవారు. అది యథార్థమైన సత్యము. దానికి ఋజువు చూపించగలను. కాని ఇప్పుడు సమయం లేదు. మనమంతా సమైక్యమై అమెరికా దేశాన్ని ప్రపంచంలో బలవంతమైన, అత్యంత గొప్పదైన, శాంతి వంతమైన దేశంగా తీర్చిదిద్దాలి. అమెరికా శక్తివంతం, శాంతివంతం అయితేనే కాని ప్రపంచంలో శాంతి నెలకొనదు. అమెరికా చిన్న ప్రపంచం వంటిది. ఇక్కడ అన్ని దేశాలనుండి మేథావులు వచ్చి ఈ దేశాన్ని బలోపేతం చేస్తున్నారు. ప్రపంచానికి అమెరికా మెదడు వంటిది. అందుకే ఎటువంటి రక్తస్రావం (hemorrhage) జరగకుండా చూసుకోవాలి. నేను మన కుటుంబంలో ఒక సభ్యుడిని. మన పిల్లలను ప్రపంచ రత్నములుగా తయారు చేయాలి. సమాజ శ్రేయస్సు గురించి, కుటుంబం గురించి ఆలోచించే టటువంటి మంచి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిష్టులుగా తయారు కావాలి. యువత తమ తల్లితండ్రులను, కుటుంబాన్ని, మతమును ప్రేమించాలి. మతమును వదలి పెట్టక్కరలేదు. ప్రతి మతము మంచిదే. అన్ని మతములు ఉండాలి. సమైక్యమై ప్రపంచాన్ని ప్రశాంతినిలయంగా తీర్చిదిద్దాలి. అందరికి దివ్యమైన ఆశీస్సులు.

## వేదాంతకథాస్రవంతి

# లౌకిక సంబంధం

ఒక స్వామీజికి శిష్యుడుగా ఉన్న ఒకగృహస్తు తన కుటుంబం పట్ల ఎంతో మమకారంతో ఉండేవాడు. అశాశ్వతమైన ప్రపంచం గురించి స్వామీజి అతనికి బోధ చేస్తుండేవాడు. జీవితం గురించి, భార్యభర్తల మధ్య, తండ్రి కొడుకుల మధ్య ఉన్న లౌకిక బాంధవ్యాల గురించి మాట్లాడుతుండేవాడు. అయినా ఆ గృహస్తు తన కుటుంబంతో పొందుతున్న ఆనందానుభూతులతో స్వామీజి మాటలను అంతగా పట్టించుకోలేదు. అతనికి తన మాటలలోని నిజాన్ని తెలియజేయాలని ఆయన అతనికి ఒక మాత్ర ఇచ్చి అది మింగితే చనిపోయిన వాడిలా కనిపించినా స్పృహలోనే ఉంటావని చెప్పాడు. ఆ మాత్ర మింగిన తరవాత ఏమి జరిగిందో తనకు చెప్పమన్నాడు. స్వామీజి చెప్పిన విధంగానే ఆ శిష్యుడు మాత్ర మింగాడు వెంటనే అతడు చనిపోయినవాడులా శ్వాసలేకుండా ఉండిపోయాడు. అతని కుటుంబ సభ్యులు అతను హఠాత్తుగా చనిపోయాడని ఏడుస్తూ కూర్చున్నారు. ఇరుగు పొరుగువారు వచ్చి అతని శరీరాన్ని బయటకు తీసుకు వచ్చి దహన కార్యక్రమం గురించి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సమయంలో ఒక బైరాగి అక్కడకు వచ్చాడు ఏమి జరిగిందని అడిగాడు. దానికి ఆ గృహస్తు తల్లి తన కొడుకు హఠాత్తుగా చనిపోయాడని ఏడుస్తూ చెప్పింది. ఎవరైనా అతని బదులు చనిపోగలిగతే అతనిని బ్రతికిస్తాను అని ఆ బైరాగి అన్నాడు. దానికి అతని తల్లి నా జీవితం చివర దశలో వున్నాను, నేను చని పోగలను కాని అతని పిల్లలు చిన్నవాళ్ళు ఏమిటి వాళ్ళ పరిస్థితి అని ఆలోచిస్తున్నాను అని అంది. ఆ బైరాగి గృహస్తు భార్యను అడిగాడు ఆమె అతని బదులు చనిపోగలదా అని. నా పిల్లలు ఇంకా చిన్నవాళ్ళు, నేను చనిపోతే వాళ్ళని ఎవరు చూస్తారు అని ఆమె అంది. కొంతసేపటికి నిద్రలో నుండి లేచినవాడిలా ఆ గృహస్తు లేచి కూర్చున్నాడు. అ బైరాగి వేషంలో వచ్చిన ఆ సన్యాసి ఈ లౌకిక బంధాలను ఇంకా నమ్ముతున్నావా, అవి శుష్కము, భ్రమ అని నీకు అర్థం కాలేదా, ఈ మాయా

ప్రపంచం నుండి బయటపడి నాతో రా అని అన్నాడు. అతడు ఈ లౌకిక సంబంధాల అవాస్తవికత తెలుసుకుని వెంటనే ఇల్లు వదలి సన్యాసితో వెళ్ళిపోయాడు.

(స్వామి సంబుద్ధానంద వ్రాసిన వేదాంత ట్రూ స్టోరీస్ నుండి సేకరణ)

# కథాసూక్తము

ఒకసారి స్వామి భక్తులతో మాట్లాడుతూ భగవంతుని గురించి ప్రస్తావన వస్తే భగవంతునికి అన్ని సంపదలు ఉన్నాయి, ప్రతీది ఆయనదే అని అన్నారు. అందరికి ఆహారం ఇచ్చాడు కాని ఆయన తీసుకోడు. అన్ని మనకు ఇచ్చి ఆయన బిక్షమెత్తుకుంటాడు. ఆదిబిక్షువు ఆయన. ఆయన మనకు జీవించడానికి అవసరమైన గాలి, నీరు ఏర్పాటు చేసాడు. భగవంతుడు ఏమి ఆశించడు, యాచించడు, ఏమి ఇచ్చినా పుచ్చుకుంటాడు. ఆయనను పొగడినా, నిందించినా ఏమీ అనుకోడు. మనకు లభించే ఫలితం దానికి తగ్గట్టుగా వుంటుంది. అది మనం గమనించాలి. భగవంతుని కోరుకుంటే ఏదో జరుగుతుందని ఆలోచిస్తాం. అది జరిగితే ఆయనని పొగుడుతాము, జరగకపోతే ఆయనని నిందిస్తాము. మనం చేసిన కర్మలబట్టి ఫలితం ఉంటుందన్న విషయం అర్థం చేసుకోము, కాని భగవంతుడు కారణం అని అనుకుంటాం. ఆయన సాక్షీభూతం గానే ఉంటాడు.

ఇంకొకసారి డాక్టర్ల గురించి మాట్లాడుతూ వాళ్లు పేషంట్లను చూడాలి, పేషంట్లు ఏమీ ఇవ్వలేని స్థితిలో ఉంటే వాళ్ళ దగ్గర నుండి ఏమీ తీసుకోకూడదు అని అన్నారు. అదే తమ రోగం గురించి ఎంతైనా ఖర్చుపెట్టగలిగే స్తోమత ఉన్నవాళ్ళ దగ్గర ఎంత తీసుకున్నా ఫరవాలేదు అది తప్పు కాదు. అలా తీసుకున్న దానిలో నుండి కొంత సమాజ హితానికి ఉపయోగించాలి అని స్వామి అన్నారు.

# విశ్వయోగి ఉవాచ

## “ఇల్లు ఒక కట్టడం మాత్రమే, దానిలో నివసిస్తున్న వ్యక్తులు శాంతిగా ఉంటూ మనస్సును శాంతితో నింపుకొని వ్యవహరిస్తుంటే అది నిలయమనిపించుకుంటుంది”

విశ్వయోగి విశ్వంజీ మహరాజ్ వారి ఆకాంక్ష ప్రపంచమంతా సదా ప్రశాంతంగా ఉండాలని. ఆ కారణంగానే స్వామి ఉపన్యాసాలలో ఎక్కువగా వినిపించేది శాంతి. ప్రపంచంలోని దేశాలన్నీ శాంతియుతంగా పరస్పరం సహకరించుకుంటూ ఉండాలని వారు పదే పదే ఉద్ఘాటిస్తూ ఉంటారు. అంతే కాక విదేశాలకు వెళ్ళి అక్కడ ఆ దేశనాయకులను కలుసుకొని ప్రపంచ శాంతి ఆవశ్యకతను వారికి తెలియజేస్తుంటారు. దేశంలో శాంతి నెలకొనాలంటే కుటుంబాలలో వ్యక్తులు ప్రశాంతతో జీవించాలి. దీనికి కావలసినది వ్యక్తులు తమ మనస్సులను శాంతి భరితం చేసుకోవాలి. ప్రతి ఇంటిలో ఒక పెద్ద (తండ్రి, లేక పెద్ద తండ్రి, మామ ఏవరో ఒకరు ఉంటారు.) వారు చెప్పినట్లు నడుచుకుంటూ, సామరస్యంగా ఉన్నప్పుడే కుటుంబం ఉన్నతంగా ఉంటుంది.

దురదృష్టవశాత్తు చాలా ఇండ్లలో పిన్నలు పెద్దల మాటలు వినకుండా వారి ఇష్టం వచ్చినట్లు కొట్లాడుకుంటూ ఉండడం చూస్తూనే ఉంటాం. అటువంటి కుటుంబాల వల్ల వాళ్లు నినసిస్తున్న గ్రామాలలో శాంతి కొరవడుతుంది. రాజకీయాలు కలహాలకు దోహదం చేస్తున్నాయి. గ్రామాలలో పంచాయతీ ఎన్నికల సందర్భంలో గ్రామం ఐకమత్యం కోల్పోయి రెండు మూడు వర్గాలుగా విడిపోతున్నది.

గ్రామ పెద్దలు ఈ సమస్యకు కారణం తెలుసుకొని కలహాల నివారణకు కృషి చేయాలి. శాంతియుత సహజీవనమే లక్ష్యంగా ముందుకు సాగాలి. పెద్దలను పిల్లలు అనుకరిస్తూ ఉంటారు. తండ్రి అబద్ధాలు పలుకుతూ తన పిల్లలు సత్యవంతుగా ఉండాలనుకోవడం పొరబాటు. తల్లి దండ్రులు ఆదర్శ వంతులుగా ఉన్నప్పుడే వారి సంతానం కూడా ఆదర్శవంతులుగా ఎదుగుతారు. పైన ఉదహరించిన స్వామి వాక్కులో ఈ విషయం స్ఫురిస్తున్నది.

# శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి

## (టెంబే స్వామి)

## సద్గురు చరిత్ర

## పన్నెండవ అధ్యాయము

- శ్రీ జి.వి.ఎల్.ఎన్. విద్యాసాగర శర్మ

(గత సంచిక తరువాయి)

### తొలిపలుకు

**నమస్తే యోగిరాజేంద్ర దత్తాత్రేయ దయానిధే**
**స్మృతిం తే దేహి మాం రక్ష భక్తిం తే దేహి మే దృఢాం ॥**

**ఆదౌ యస్సభవో హి దత్తవిభవ ష్టెంబేకులోద్భాసకో**
**బాల్యే బ్రహ్మతపోనుకూలపఠనం పశ్చాత్ గృహస్థాశ్రమః**
**తత్ర శ్రీగురుదత్తపాదభజనం సంసారత్యాగ స్తతః**
**అబ్రహ్మస్థితి లోకదేశిక నమః శ్రీవాసుదేవాయ తే ॥**

ఓం శ్రీ దత్తాత్రేయాయనమః, సమర్థ సద్గురు పరబ్రహ్మణేనమః. శ్రీ వాసుదేవానంద సరస్వతీస్వామివారి పూర్వాశ్రమమునకు సంబంధించిన చరిత్ర ఈ గ్రంథము యొక్క పూర్వభాగమున వివరించబడిన విధముగనే, సన్న్యాసదీక్షానంతరము శ్రీ స్వామివారు జరిపిన ఇరువదిమూడు చాతుర్మాస దీక్షా సమయములలోని విశేషములు, ఆసేతు శీతాచాలము కాలినడకనక ముమ్మారు వారు పర్యటించి ప్రకటించిన లోకోత్తర మహిమాతిశయములు ఈ గ్రంథము యొక్క ఉత్తరార్థము నందు శ్రీ దత్తాత్రేయ ధుండీ రాజకవీశ్వర్ విపులముగా వర్ణించిరి. ఈ అధ్యాయము నుండి 51వ అధ్యాయము వరకు మొత్తము 40 అధ్యాయముల ఉత్తరార్థ చరిత్రలో ఆయా విశేషములను మనము కూలంకషముగా తెలిసికొనగలము. పూవు పుట్టగనే పరిమళించినట్లు టెంబేమహారాజ్ బాల్యము నుండి తాము మహాసిద్ధి నందువరకు వెల్లడించిన అసాధారణ దివ్యప్రతిభాశక్తులు స్పష్టపడక మానదు. శ్రీ దత్తప్రభువు ప్రత్యక్షముగా వారితో సంభాషించుచుండుట

ఈ విషయమును మరింత ధ్రువపరచుచున్నది. ఈ అధ్యాయములో శ్రీ స్వామి వారు ఉజ్జయినిలో జరిపిన ప్రథమ చాతుర్మాసదీక్షా విశేషములు తెలుపబడినవి. ముందుగా వారి దైనందిన కార్యక్రమ మేవిధముగా నుండెనో తెలిసికొందము.

## మొదటి చాతుర్మాసదీక్ష - ఉజ్జయిని (శక సం॥ 1813)

## దైనందిన కార్యక్రమము

దత్తప్రభువు ఆజ్ఞాపించిన ప్రకారము శ్రీ ఉజ్జయినిలో నివసించుచున్న శ్రీ నారాయణానంద సరస్వతీస్వామివారి నుండి మహారాజ్ కరదండము గ్రహించిరి. సర్వత్రా వర్ణాశ్రమాచార ధర్మలోపములు ప్రబలముగా కలుగు చున్నందున భరత ఖండములో కాలినడకన సంచరించుచు లోకులకు ఉపదేశ మొసగి, ధర్మసంస్థాపనము చేయవలసినదిగా ఆయనను దత్తప్రభువు ఆజ్ఞాపించెను. తుదిక్షణము వరకు మహారాజ్ ఆవిధముగనే ఆచరించుచుండిరి. దండము పరిగ్రహించిన పిదప, ప్రథమ చాతుర్మాస దీక్షను వారు ఉజ్జయినిలో జరిపిరి. గురువుగారు బలవంతముచేసి ఆపుటచే వారు కొన్నాళ్ళు ఉజ్జయినిలోనే నివసించిరి. ఆయన దైనందిన కార్యక్రమము నియమబద్ధముగా నుండెడిది. వారు వేకువఝాముననే నిద్రలేచి, శౌచము, ముఖమార్జన మాచరించి స్నానము చేసెడివారు. తరువాత దండతర్పణము, ప్రణవజపము చేసి, దత్తమూర్తిని అభిషేకించి భస్మమలదెడివారు. సన్యాసులకు పూలు త్రెంచుటకు ఆజ్ఞ లేకపోవుటచే ఎవరైన తెచ్చి యిచ్చినచో ఆ పూలతో పూజించెడివారు. పూలు దొరకని సమయములో ఒక్క భస్మావలేపనమే చేసెడివారు. విద్యార్థులెవరైనను వచ్చినచో వేదము, శాస్త్రము చెప్పెడివారు. మధ్యాహ్నము మరల స్నానముచేసి, నిత్యకర్మయైన తరువాత దక్షిణాది బ్రాహ్మణుల యింటనే భిక్ష గ్రహించి తెచ్చుకొని, ఆ భిక్షనంతయు కలిపి, ఒక కబళముగా జేసుకొని భుజించు చుండెడివారు. నిత్యము మూడు గృహములనుండి మాత్రమే భిక్ష గ్రహించవలయు నను నియమము వారికుండెడిది. మధ్యాహ్న మెవరైనను శాస్త్రీయ విషయములలో సందేహములు కలిగి ప్రశ్నించినచో ఆ ప్రశ్నల కన్నింటికి సంతృప్తికరముగా, యథావిధి సమాధానము లొసగుచుండెడివారు. సాయంకాలము మరల స్నానము చేసి, అనుష్ఠాన మొనరించుకొని, పురాణము చెప్పెడివారు. వారి

పురాణ ప్రవచనము అపూర్వమై శ్రోతలను, ముగ్ధులను జేసెడిది. సోపపత్తికముగా, సప్రమాణముగా అన్ని విషయములను నిరూపించి, అందరిని యొప్పించెడివారు. పురాణ ప్రవచన సమయమున శ్రోతలుగా అన్ని వర్ణములవారును, స్త్రీలును వచ్చెదరు. కనుక వేదవాక్యములు నోటితో పలుకరాదు. అట్లు చేసిన వేద పురుషుడు శపించును. కావున వారు తమ ప్రవచనములందు వేదవాక్యములకు సంబంధించిన అర్థమును మాత్రమే వివరించెడివారు.

మహారాజ్‌కు మొదటి నుండియు సంగ్రహేచ్ఛ లేకుండెడిది. ఆయన దగ్గర నాలుగు లంగోటీలు, రెండు శాటీలు, ఒక కరదండము, కఱ్ఱతో గాని లేదా కంచుతో గాని చేసిన కమండలము ఇవి మాత్రమే యుండెడివి. ఎప్పుడైనను ఆయన ధావళి వాడుచుండెడివారు. ఉపనిషద్గ్రంథములు, పంచాయతన సంపుష్టము (కరండా), రెండు దత్తమూర్తులు, నీళ్ళు తోడుకొనుటకు ఒక త్రాడు ఆయన దగ్గరుండెడివి. అవి తప్ప మరి వేనిని తమ దగ్గర యుంచుకొనెడివారు కారు. ఎవరిచేతను సేవ చేయించుకొనెడివారు కారు. ఎవరిని తాకినను, శౌచము పోయి వచ్చినను తప్పనిసరిగా స్నానము చేసెడివారు. ఏవేళలోనైనను పాదరక్షలు లేకనే కాలినడకతో ప్రయాణము చేసెడివారు. సిద్ధులన్నియు వారి వశమై యున్నను ఎన్నడు వానిని తమ కొఱకై ఉపయోగించుకొనెడివారు కారు. అట్లు అత్యంత కఠిన శాస్త్రీయ నియమములను వారు పాటించుటచేత వారి సదుపదేశములను జనులు వెంటనే నమ్మి అమలుపరచుచుండిరి. ఆవిధముగా మహారాజు ప్రవర్తనము ఆదర్శప్రాయముగా నుండుటచేతనే, జనులలో నానాటికి వారియెడ భక్తిశ్రద్ధలు అధికతరము కాజొచ్చెను.

## కాళీభయ్యా

భాద్రపద శుద్ధ పౌర్ణమినాడు చాతుర్మాసదీక్షా విరమణమైన తరువాత మహారాజ్ ఉజ్జయిని నుండి బయలుదేరి మహత్‌పూరా చేరుకొని అచ్చట మకాం చేసిరి. దక్షిణాది బ్రాహ్మణుల ఇండ్లలో తప్ప యితర బ్రాహ్మణుల యిండ్లలో భిక్ష గ్రహించరాదను నియమముండుట వలన భిక్ష దొరకక మహారాజ్ కొన్ని

దినములు ఉపవాసముండవలసి వచ్చెడిది. ఉపవాస సమయములలోగూడ పదిక్రోసుల దూరము వారు నడిచెడివారు. ఆ నియమ మెప్పుడును తప్పెడివారుకారు. ఎచ్చటనైనను మకామున్న చోట దత్తప్రభువు ఆజ్ఞానుసారము సన్మార్గము నుపదేశించెడివారు. వారే గ్రామము పోయినను వారి శాంతి విద్యా తపములను జూచి, భక్తితత్పరులై వారిని తమ గ్రామమందే యుండుడని జనులు బలవంతము చేసెడివారు. చాతుర్మాసదీక్షాకాలమున మహారాజ్ తీర్ధ క్షేత్రముల యందు నివసించు చుండెడివారు. ఇతర సమయములందు మూడు రోజులకంటె ఎక్కువగా నెక్కడును ఉండెడివారుకారు. కాని గ్రామస్థుల భక్తిశ్రద్ధలు ఎక్కువగా నుండి, తమ వలన వారికి మేలు కలుగునని దత్తప్రభువు సూచించినప్పుడు మాత్రము మరికొన్ని రోజులు వారితో గడిపెడివారు. ఆవిధముగా మహత్పూరాలో వారు కొన్నిరోజులుండిరి.

ఆ గ్రామములో కాళీభక్తుడైన "కాళీభయ్యా" అను పేరుగల బ్రాహ్మణు డొకడుండెడివాడు. అతను మొదటినుండియు ఆచార నిష్ఠలతో నుండి దైవానుగ్రహము పొందెను తపస్సుచేసి జ్ఞానసంపన్నుడయ్యెను. ఒకసారి గ్వాలియర్ సింధియా మహారాజ్ శ్రావణమాసములో ఒక లక్ష బ్రాహ్మణ సమారాధన చేయించిరి. ఆ సమయమున కాళీభయ్యా అచ్చటికిపోయి, బయట పారవేసిన పులి విస్తరాకులలోని పదార్థములు తినెను. అప్పటినుండి ఆయనకు పిచ్చియెత్తి రాళ్ళు విసరుట, తిట్టుట, బ్రాహ్మణులెవరైనను భిక్ష పెట్టిన ఆ భిక్షను పారబోయుట, మరల మరియొక చోటికి పోయి భిక్షమెత్తుట మొదలైన పిచ్చి పనులు చేయుచుండెను. అందరును అతనిని జూచి పిచ్చివాడనుకొనిరి. మహారాజ్ అక్కడకుపోయి అతని చర్యను గమనించెను. కాళీభయ్యా పిచ్చివాడు కాదు. సిద్ధపురుషుడని గ్రహించెను. "ఈయన మహానుభావుడు. మీరీయనను బాధించరాదు. ఈయనకు కోపము వచ్చినవో మీరు సర్వనాశనమయ్యెదరు" అని వారు జనులను హెచ్చరించిరి. ఆ హెచ్చరికకు జనులందరు భయపడిరి. అప్పటి నుండి వారందరు కాళీభయ్యాపై ఆదరాభిమానములు కలిగియుండిరి.

రాంజీయను పేరుగల ఒక బ్రాహ్మణుడు కాళీభయ్యాను సేవించుచుండెను. ఆయనకు స్నానము చేయించుట, భోజనము పెట్టుట, బట్టలు కట్టుట. ఇంటికి

తీసుకొని వచ్చుట, పరుండబెట్టుట మొదలగు పనులన్నియు చేయుచుండెను. ఎక్కడికైనను కాళీభయ్యా నడచిపోవుచున్నప్పుడు ఊతముగా నుండునని పట్టుకొనుటకు ఒక చేతికర్ర ఇచ్చెను. ఒక సమయములో రాంజీ గురువుగారు ఆ గ్రామమునకు వచ్చెను. కాళీభయ్యా యింటిలో రాంజీయున్న విషయము తెలిసికొని అక్కడకు పోయెను. ఆయన తన యింటిలోనికి రాగానే కాళీభయ్యా తన చేతి కర్రతో రాంజీని బలముగా కొట్టెను. అదిచూచి తననుగూడ ఆయన కొట్టునేమో నన్న భయంతో వెంటనే రాంజీ గురువుగారు అక్కడినుండి పలాయనము చిత్తగించెను. కాళీభయ్యా తన చేతిలోని కర్రను రెండుముక్కలు చేసి "ఇదిగో! నీ కర్రను నీవే తీసుకో!" అని ఆ రెండు ముక్కలు రాంజీ మీద విసరివైచి ఎక్కడికో వెడలిపోయెను. కాళీభయ్యా తనను కర్రతో కొట్టినప్పుడు ఎవరో పూలు చల్లినట్లనిపించినదే కాని రాంజీకి ఎటువంటి బాధ కలుగలేదు. ఆ క్షణమునుండి రాంజీకి గురుప్రసాదము పుష్కలముగా లభించెను. తన దేహత్యాగమునకు 40 దినముల ముందు కాళీభయ్యా ఉన్మాదస్థితిని వదలి, సదా, ధ్యాన సమాధినిష్ఠుడై యుండెడివాడు. శక సంవత్సరము 1822లో ఆయన దేహత్యాగము చేసెను.

## కేశవరావు వృత్తాంతము

మహత్‌పురా నుండి మహారాజ్ సారంగపురము చేరుకొనిరి. అచ్చటివారు బలవంతము చేయుటచే కొన్నిరోజులు వారు అక్కడ ఉండవలసివచ్చెను. అనేకులాయన దర్శనార్థము వచ్చుచుండిరి. మహారాజ్ దయవలన అందరి కోర్కెలు దీరుచుండెను. ఆ గ్రామములో కేశవరావ్ అను నాస్తికుడొకడుండెను. అతడు దేవీ డాక్టర్. అతడు ప్రతిరోజు మహారాజ్‌ను, మహారాజ్ దర్శనార్థము వచ్చెడి భక్తులను ఊరకనే నిందించుచుండెను. అతడు జన్మతః బ్రాహ్మణుడైనను స్నానము, సంధ్య, నైవేద్యము, వైశ్వదేవము మున్నగు ఆచారములన్నింటిని ఎప్పుడో గుంటలో పెట్టి గంట వాయించెను. ఒకరోజు అతడు మహారాజ్ దర్శనమునకై పోయెను. ఆ రోజు ప్రతిదినము వచ్చెడి వారికంటె ఎక్కువమంది భక్తులు మహారాజ్ చుట్టును పరివేష్టించి యుండిరి. ఆ సమయములో కేశవరావ్ మహారాజ్ దగ్గరకుపోయి తమ యింటికి భిక్షకు రావలసినదని వారిని

అభ్యర్థించెను. అప్పుడు మహారాజ్ “నీవు బ్రాహ్మణుడవుగా నాకు కనిపించుట లేదు. మీ యింటిలో నైవేద్యవైశ్వదేవములు లేవు, కనుక మీ యింటికి రాను” అని నిష్కర్షగా, నిర్మొహమాటముగా, స్పష్టముగా చెప్పిరి. అప్పుడు కేశవరావ్ “మీరు పూనా కరాడ బ్రాహ్మణులు. మా యింటిలో నైవేద్య వైశ్వదేవములు లేవు. నేను బ్రాహ్మణకర్మలు చేయను, మీరు వచ్చినచో ఎవరిచేతనైనను చేయించెద”నని పలికెను. ఆ మాటలు విని మహారాజ్ కోపించి “ఛీ! భిక్షకు మీయింటికి వచ్చుటయా? నీ ముఖము చూచిననే పాపము వచ్చును. పొ”మ్మని కసరుకొనిరి. అది వినగానే కేశవరావ్‌కు అభిమానము తలయెత్తెను. అంతమందిలో తననట్లు విమర్శించుచు మహారాజ్ కఠినముగా మాట్లాడుట వలన ఖిన్నుడై, మారుపల్కక, మొగమింతజేసుకొని విసవిస వెడలిపోయెను. అతడు ఇంటికివచ్చి అంతమందిలో మహారాజ్ తన్ను గురించి ఏమనెనో తల్లికి చెప్పి ‘ఆయన ఎంత మహాత్ముడైనను అంతమందిలో అట్లు పలికి నన్నవమానించుట ఆయనకు తగని పని’ యని విమర్శింపజొచ్చెను. అప్పుడు తల్లి “ఆ మహారాజ్ అన్నమాటలలో అసత్యమేమున్నదిరా? మనము బ్రాహ్మణులమై యుండి మన యింటిలో మనము బ్రాహ్మణకర్మల నాచరించు చున్నామా? ఇటువంటి స్థితిలో ఆ మహారాజ్‌ను మన మేమొగము పెట్టుకుని భిక్షకు పిలువగలము? ఒకవేళ మనము తెలియక పిలిచినను ఆయన ఎందుకు వచ్చును? పైగా ఆయన ఏమో అన్నారని మొగము గంటు పెట్టుకొని ఆయనను తూలనాడుచున్నావా? నీదోషము నెత్తిచూపి, సన్మార్గమున నడుపుమని చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞుడవై యుండవలసినదిపోయి ఇంతగొడవ చేసి నిందించుచున్నావా? నీకసలు బుద్ధిలేదు. నీవు బాగుపడవు. ఇప్పటికైనను కళ్ళుతెరచి, ఆయనను క్షమించుమని వేడుకొను” మని కొడుకును మందలించెను. తల్లి మాటలు విని కేశవరావ్ ఆలోచించెను. అతనికి తన తప్పు తెలిసి వచ్చెను. తానొనరించిన కృత్యములకు పశ్చాత్తాప పడసాగెను.

అచ్చటి జనులు మహారాజ్‌ను చూచి “వాడు దుర్మార్గుడు. మీరు చెప్పెడి హితము వాడి తలకెక్కదు మీ మాటలకు కోపము వచ్చి వెళ్ళిపోయెను. ఇక ఇక్కడకు వాడసలురాడు” అని పలికిరి. మహారాజ్ మందహాసము చేసి “తొందర

పడక కొంచెమాగి చూడుడు. ఏమి జరుగునో మీకే తెలియును” అనిరి.

కొంతసేపటికి కేశవరావ్ “అమ్మా! నేను చాలా తెలివి తక్కువగా ప్రవర్తించి తిని. నీవన్నది నిజమే. నాలో బ్రాహ్మణ్యమేమున్నది? ఇటువంటి వాని యింటికి ఆ మహారాజ్ ఎట్లు వచ్చెదరు? దేవునిమీద ప్రమాణము చేసి చెప్పుచున్నాను. మహారాజ్ నాపై కరుణించి మన యింటికి భిక్షకు వచ్చువరకు నేను అన్నము ముట్టను” అని తల్లితో చెప్పి, పరుగు పరుగున మహారాజ్ దగ్గరకు వచ్చి, సాష్టాంగ ప్రమాణముచేసి, డగ్గుకత్తికతో “స్వామీ! నేను పాపిని. తెలియక నేనన్న మాటలను మీరు క్షమించవలెను. నాకు మీరే దిక్కు. నాకు దారి మీరు చూపించ వలెను. ఇకమీద మీమాట ప్రకారమే నడుచుకొందు”నని దీనముగా ప్రార్థించెను. కేశవరావ్‌లో వచ్చిన మార్పును జూచి అందరును ఆశ్చర్యపడుచుండిరి. అంతలో కేశవరావు తల్లి అచ్చటికి వచ్చెను. ఆమె మహారాజ్‌కు నమస్కరించి “స్వామీ! మీరు మా యింటికి భిక్షకు రానంతవరకు ఉపవాసముందునని మావాడు దేవునిపై ప్రమాణము చేసెను. మీరు ముందు మా అబ్బాయికి బ్రహ్మకర్మ నేర్పుడు. ఆ కర్మలన్నియు యథావిధిగా వీడు చేయుచున్నాడను నమ్మకము కుదిరిన తరువాతనే మాయింటికి భిక్షకు రండు. పాలముంచినను నీటముంచినను మీదే భార”మని విన్నవించెను. అందుకు మహారాజ్ అంగీకరించి కేశవరావ్‌కు సంధ్య, పూజ, నైవేద్యము, వైశ్వదేవము మున్నగు బ్రాహ్మణ కర్మలన్నియు నేర్పిరి.

కేశవరావ్ మహారాజ్ నేర్పిన కర్మలన్నింటిని నియమ నిష్ఠలతో ఆచరించు చుండెను. అదిచూచి మహారాజ్ సంతుష్టులై ఒకరోజు వారంటికి భిక్షకు పోయిరి. కేశవరావ్ తన జన్మ ధన్యమైనదని తలచి, తన ఉపవాసమునకు స్వస్తిచెప్పి ఆరోజు అన్నము తినెను. ఆనాటి నుండి ఆయన దైవబ్రాహ్మణ భక్తికలవాడై బ్రహ్మకర్మలు చేయుచుండెను. నిత్యకర్మలు నిర్వర్తించనిదే పచ్చి మంచినీరైనను త్రాగెడివాడు కాడు. సజ్జనసంగతి వలన ఎంతటి భ్రష్టుడైనను సన్మార్గుడెట్లు కాగలడో! ఈ ఉదంతము మనకు చక్కగా వెల్లడించుచున్నది.

కేశవరావ్ ఆ గ్రామమునకు రాకపూర్వము పూనాలో నివసించుచుండెను. పెండ్లియైన తరువాత ఉద్యోగాన్వేషణలో ఒంటరిగా ఆ గ్రామమునకు వచ్చెను.

తనకు వివాహమైన విషయ మెవరికిని తెలియకుండ దాచిపెట్టి, మామ్లేగారింట నివసించుచుండెను. ఆ విధముగా కొంతకాలము గడచెను. సారంగపూర్‌లో కేశవరావ్ ఉన్న విషయము తెలుసుకొని, కాపురము చేయించుటకై యుక్త వయస్కురాలైన తన కుమార్తెను తీసుకొని, అతని మామగారు సారంగపూర్ వచ్చెను. "ఆ పిల్లతో నేను కాపురము చేయను. ఇక్కడ నుండి ఆ పిల్లను తీసుకొని పొండి" అని కేశవరావ్ గొడవ చేసెను. మామ్లేదారు కేశవరావ్ మామగారిని చూచి "ఇప్పుడు మీరేమియును మాట్లాడవద్దు. ఆ పిల్లను మా యింటిలో కొంతకాలముంచుడు. తర్వాత నేను నచ్చజెప్పి మీ అమ్మాయి కాపురము చక్కజేసెద"నని చెప్పెను. కొన్నాళ్ళు గడచిన పిదప ఆ మామ్లేదారు తాను చెప్పిన విధముగా కేశవరావ్‌కు నచ్చచెప్పి ఆయన భార్యను ఆయనకు అప్పగించెను. ఆ పిల్లతో కేశవరావ్ సలక్షణముగా కాపురము చేయుచుండెను.

కొన్నాళ్ళకు కేశవరావ్‌కు ఒక కుమారుడు పుట్టెను. ఆ పిల్లవాడు బారుడుండెను. వాడు ఆజానుబాహుడు. చిదిమి దీపము పెట్టినట్లు ముద్దులు మూటగట్టుచుండెను. ఆ యూరిలోని వారందరును ఆ పిల్లవానిని అల్లారు ముద్దుగా చూచుకొనిచుండిరి. ఆ పిల్లవాని కైదేండ్లు వచ్చినవి. కొన్ని ప్రార్ధనా శ్లోకము లతడు కంఠస్థము చేసి శ్రావ్యముగా చదువుచుండెడివాడు. ఒకరోజు వారింటికి ఒక జటాధారి వచ్చెను. ఆ పిల్లవాడాయనను జూచి వినయముతో పాదాభివందనము చేసెను. ఆ యోగి ఆ పిల్లవానిని చూచి "ఏమిరా! ఈ ప్రపంచములో ఇంకను ఎన్నాళ్ళు తగుల్కొని యుండెద?"వని ప్రశ్నించెను. "రేపటి వరకు మాత్రమే"నని ఆ పిల్లవాడు పలికెను. ఆమాట విని శిరః కంపముజేసి ఆ జటాధారి తన దారిన తానేగెను. వారిరువురి మాటలోని భావేమేమో తెలియక? దగ్గరున్నవారాశ్చర్యపడిరి.

మరునాడా పిల్లవాడు ప్రొద్దుననే లేచి స్నానము చేసెను. ఇంటిలోనివారికి, బంధువులకు, పెద్దలకు నమస్కరించెను. గ్రామస్థులనందరిని కలుసుకొని వందనమాచరించి "మీరందరును సద్బుద్ధి కలిగి, పరమేశ్వరునిపై విశ్వాసముంచి మెలగు"దని చెప్పి, సెలవు తీసుకొని యింటికి వచ్చెను. "ఎప్పటికినీ పాదసన్నిధి నాకు లభించునట్లనుగ్రహింపు"దని ప్రార్థించి, దేవునకు నమస్కరించి, అందరి

సమక్షమున దేహము విడిచెను. అదిచూచి అందరును దుఃఖించిరి. ఆ పిల్లవాని తల్లిమాత్రము దుఃఖపడక, అతి వివేకబుద్ధితో, వైరాగ్య భావముతో **"జాతస్య మరణం ధృవం; ఋణానుబంధరూపేణా పశుపత్నీ సుతాలయా"** – ఇత్యాది కొన్ని ముఖ్య వాక్యములు బోధించి, తానుగూడ ఆరునెలలో పండరీపురము నందు దేహత్యాగము చేయగలనని చెప్పెను. అందరును ఆ మాటలు విని అచ్చెరువంది, "ఈ తల్లీ కొడుకులు పూర్వజన్మలో యోగభ్రష్టులై ఈ జన్మలెత్తిరి. వీరు సామాన్యులుకా"రనుకొని, యెవరి యిండ్లకు వారు పోయిరి.

కొన్నిరోజులు గడచెను. ఒకరోజు ఆమె కేశవరావ్‌ను జూచి "పండరీ పురము పోద" మనెను. కేశవరావ్ "సరే" యని భార్యను తీసికొని బయలుదేరెను. మామ్లేదారు నింటిలోని వారందరును వారిని వెంబడించిరి. వారందరును పండరీపురము చేరుకొనిరి. ఆరోజు ఏకాదశి. చంద్రభాగానదిలో అందరును స్నానముచేసి, ఆలయములోనికి ప్రవేశించి, పాండురంగ దర్శనము చేసుకొనిరి. కేశవరావ్ భార్య దేవునకు నమస్కరించిన తరువాత పతికి పాదాభివందనము చేసి" ఇప్పుడు నేను పోవుచున్నాను. వంశాంకురము లేకపోయెనని మీరు విచారపడవద్దు. పూనాలో మూరోపంత్ కుటుంబములోని పిల్లతో మీకు మరల వివాహము కాగలదు. మీకొక కుమారుడు జన్మించి వంశాభివృద్ధిచేయు"నని చెప్పి, అందరికడ శెలవుదీసుకొని, హరినామస్మరణ జేయుచు ప్రాణములు విడిచెను. తదుపరి ఆమె ఉత్తర క్రియలన్నియు నిర్వర్తించి కేశవరావ్ పూనాకు వెళ్ళెను. భార్య చెప్పిన ప్రకారము మూరోపంత్ యింటికిపోయి తన వివాహ విషయమై పిల్ల తల్లిదండ్రులతో మాట్లాడెను. కాని వారందుకు సమ్మతించక, "రెండవ పెండ్లివానికి మా పిల్ల నివ్వ" మని ఖరాఖండిగా చెప్పిరి. తన భార్య చెప్పినట్లుగా ఈ వివాహము తప్పక జరుగగలదన్న నమ్మకముతో అతడు బహుధా ప్రయత్నించి తుదకు సఫలీకృతుడయ్యెను. భార్యతో కలిసి అతడు సారంగపూర్ తిరిగివచ్చెను. తన అనుభవములో ఇన్ని అపూర్వ సంఘటనలు జరిగియున్నను ప్రారబ్ధవశమున కేశవరావ్‌కు మధ్యలో నాస్తికత్వము పట్టుకొనెను. మహారాజ్ దర్శనముచేత ఆ ప్రారబ్ధమంతయు తొలగిపోయి, ఆయన దైవభక్తి కలవాడయ్యెను.

## బడవాయ్‌లో విగ్రహస్థాపన

మహారాజ్ దగ్గర రెండు దత్తమూర్తులుండెనని ఈ చరిత్ర పూర్వభాగమున నాలుగవ అధ్యాయములో చెప్పబడినది. అందులో ఒకటి కాగల్ గ్రామములో తయారు చేయించి తెచ్చినది. రెండవది మాణగాంవ్‌లో తయారు చేయించినది. సారంగపూర్ గ్రామస్థుడైన గోవిందరావ్ అనునతడు ఒకనాడు ఆ మూర్తులలో పెద్దమూర్తిని పూజకై తన కొసగుడని మహారాజ్‌ను ప్రార్థించెను. "ఈ రెండు మూర్తులలో నేదియు నీకుపయోగించదు. వాని నెక్కడైనను స్థాపించవలయు ననుకొనుచున్నాను. మొదట నేను ఎవరికైనను వీని నివ్వవలయునని తలచితిని. కాని ఆ తర్వాత అట్లు చేసిన ఆ మూర్తులను గ్రహించినవారు అష్టకష్టములు పడుదురని దత్తప్రభువు చెప్పుటచేత నావద్దనే యుంచుకొంటిని" అని మహారాజ్ చెప్పిరి. కాని గోవిందరావ్ ఆ మాటలను లెక్కబెట్టక, బలవంతముగా మహారాజ్‌ను సమ్మతింపజేసి ఆ దత్తమూర్తిని తీసుకొనెను. తర్వాత ఒక మందిరము నిర్మించి ఆ దత్తమూర్తిని అందుంచెను. అది జరిగిన స్వల్పకాలము నకే ఆయన ఏకైక పుత్రుడు అకస్మాత్తుగా మరణించెను. ఆయన గూడ జబ్బు పడెను. ఆ సమయములో ఆయనకు "బడవాయిలో నున్న వాసుదేవ దత్త మందిరమునకు తిరిగి నన్నప్పగింపు"మని ఆ మూర్తి చెప్పినట్లు దృష్టాంత మయ్యెను. బడవాయ్ దత్తమందిరమునగల బ్రహ్మచారి లక్ష్మణబువాకును "సారంగపురమునుండి నన్ను తీసుకొనిర"మ్మని దత్తప్రభువు చెప్పినట్లు దృష్టాంతమయ్యెను. లక్ష్మణ్ బువా సారంగపరమువచ్చి, ఆ మూర్తిని గ్రహించి, నర్మదా తీరమునగల బడవాయ్‌లోని దత్తమందిరమున దానిని స్థాపించెను.

## అగ్నిహోత్రి బువా కొడుకు

సారంగపురము నుండి మహారాజ్ బయలుదేరి పోవుచుండిరి. మార్గ మధ్యమున కుంభవృష్టి కురిసినందున చేరువలోనున్న భజరంగ గడ్ అను గ్రామములోనికి పోయి, అగ్నిహోత్రి బువా యింటిముందు వసారాలోగల అరుగుపై నిలుచుండిరి. మహారాజ్ సారంగపురము నుండి బయలుదేరుటకు ముందే ఆయనను తమ యింటికి ఆహ్వానించి సగౌరవముగా తోడ్కొని

రావలయునని అగ్నిహోత్రి బువా తలచియుండెను. మహారాజ్ తమ యింటికి వచ్చిన సమయమున ఆయన యింటిలో లేడు. ఏదో పనిమీద బయటకు వెళ్ళెను. మహారాజ్ తడిసిన బట్టలు పిండుకొనుచుండిరి. పదునెనిమిదియేండ్ల ప్రాయములోనున్న బువా కొడుకు బైటికివచ్చి మహారాజ్‌ను చూచెను. ఎవరో బైరాగి యనుకొని, కోపముతో “ఎవరు నీవు? ఎవరి నడిగి ఇక్కడ నిలబడితివి? ఈ యిల్లు నీకోసము కట్టించలేదు. వెంటనే ఇక్కడనుండి లేచిపో. లేకపోయిన నీ వస్తువులన్నింటికి వీధిలో గిరవాటు వేయవలసి వచ్చు”నని అడ్డదిడ్డముగా మాట్లాడజొచ్చెను. మహారాజ్ ఒకసారి ఆతనివైపు చూచి, మౌనముగా అచ్చట నుండి బయలుదేరి, ఊరి వెలుపలకు వచ్చి, ఒక చెట్టుక్రింద కూర్చుండిరి. ఆ విధముగా ఆ రాత్రియంతయు గడిపిరి. మరల మరునాడు ప్రయాణము సాగించిరి.

మహారాజ్ అటువెళ్ళగనే ఆ పిల్లవానికి తలతిరుగుట ప్రారంభించెను. పిచ్చి లక్షణములు కన్పట్టెను. అందరిని కొట్టుట, తిట్టుట, వెకిలిచేష్టలు చేయుట మొదలుపెట్టెను. బువా యింటికి తిరిగివచ్చి, తన కొడుకు ప్రవర్తన జూచి భయపడి, జరిగిన విషయమంతయు భార్య చెప్పగా వినెను. “మన యింటికి వచ్చినవారు సామాన్యులు కారు. మహానుభావులు. మన దురదృష్టము వలన వారిని సందర్శించెడి భాగ్యము లేకపోయినది. వచ్చినవారు మహారాజ్ కావచ్చును. వారు బయలుదేరి మన గ్రామము మీదుగా ప్రయాణమై పోవుచున్నారని తెలియవచ్చినది. ఆ మహానుభావుడు వచ్చి మన యింటిముందు నిలచినను సిరి రా మోకాలొడ్డినట్లు ఆయనను గుర్తించక, నా కుమారుడే నానా దుర్భాషలాడి వెడలగొట్టుట నా దౌర్భాగ్యము. ఆయన ఎక్కడున్నను సరే! వెదకి వారిని పట్టుకొని, ప్రార్థించి క్షమాభిక్ష పొందనిదే ఈ గుమ్మము తొక్క”నని భార్యతో పలికి, బువా వెంటనే బయలుదేరి, మహారాజ్ కోసము నలుమూలలు వెదికెను. కాని వారెచ్చటను కనిపించలేదు. అయినను పట్టిన పట్టు విడువక ఆ విధముగా ఆయన ఒక సంవత్సరముపాటు అన్వేషించగా, చివరకు మహారాజ్ ఆచూకి తెలియవచ్చెను. ఆయన మహారాజ్ నివసించుచున్న గ్రామము పోయెను. మహారాజ్‌కు సాష్టాంగ నమస్కారముచేసి “మీ కొఱకు ఎన్నిరోజుల నుండియో

కన్నులలో వత్తులు వేసుకొని ఎదురుచూచుచుంటిని. కాని నా దురదృష్టవశమున మీరు వచ్చెడు వేళకు నేను పనిమీద బయటకు పోవలసివచ్చినది. మా పిల్లవాడు మిమ్ములను గుర్తించక నోటికి వచ్చినట్లు వాగినాడు. ఆ అవినయమును మీరు క్షమించి, దయచూపవలె"నని ప్రార్థించెను. మహారాజ్ ఆ మాటలు విని, కోపముతో "అవునయ్యా! నీవు ఇంటిలో లేనప్పుడు నేను మీ యింటికి వచ్చితిని. అది సరే! మీ యింటిలోని వారికి అతిధి అభ్యాగతుల నాదరించు అలవాటు లేదా! ఆరోజు నాకు జరిగిన మర్యాద మరెంతమందికి జరిగినదో! ఇట్లు జరుగకుండ పెద్దవాడివి నీవైనను యింటిలోనికివారికి బుద్ధి చెప్పనక్కరలేదా! అతిధి అభ్యాగతుల నాదరించుట గృహస్థధర్మము. ఇంటికి వచ్చిన వారిని గౌరవించుట మర్యాద లక్షణము. మీవంటి వారే ఆదరించకపోయినచో ఇక సన్న్యాసు లెచ్చట నిలువగలరు? నీవు అగ్నిహోత్రివన్న అభిమానముతో అందరును నిన్ను బువా యని గౌరవించుచున్నారు. కనీసము గృహస్థ ధర్మము లైనను నీలో కనిపించుటలేదు. నీవేమి బువావయ్యా! నీవు ఆచరించెడి కర్మలన్నియు ఆడంబరమునకేగాని అంతశ్శుద్ధికి, భగవత్కృపకు పాత్రములు గావు" అని చివాట్లు పెట్టిరి. అగ్నిహోత్రికి తన అజ్ఞానము తెలిసివచ్చెను. చేసిన తప్పు కన్నులగట్టెను. మనస్సు ఖేదపడెను. కన్నుల నుండి నీరు జలజల కారెను. పశ్చాత్తాపాగ్ని అతని శరీరమును నిలువెల్ల దహించెను. తన తప్పులు క్షమించుడని మహారాజ్‌ను పదేపదే వేడుకొనెను. తన యింటికి దయచేయుడని మహారాజ్‌ను ప్రార్థించెను. తన కొడుకు పిచ్చితగ్గుట కేదైనా ఉపాయము చెప్పుడని ప్రాధేయపడెన. మహారాజ్ అతనిపై దయకలిగి, మంత్రించిన భస్మ మొసగి "ఈ భస్మము పిల్లవాని నుదుట నుంచుము. వ్యాధి తగ్గగల"దని నుడివిరి. అగ్నిహోత్రి యింటికి వచ్చి, మహారాజ్ ఇచ్చిన భస్మము పిల్లవాని నుదుటపెట్టెను. క్రమక్రమముగా ఆ పిల్లవాడు కోలుకొని ఆరోగ్యవంతుడయ్యెను.

అవధూత చింతన శ్రీ గురుదేవదత్త

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పన్నెండవ అధ్యాయము సంపూర్ణము.

(సశేషం)

# విశ్వహృదయార్చన

(గత సంచిక తరువాయి)

"మీ మనస్సు నిలకడగా కేవలం పదకొండు సెకండ్లు మీరు సాయిని ధ్యానించండి" మరుక్షణం పన్నెండవ సెకనులో నేను మీ ఎదుట సాక్షాత్కరిస్తాను" అన్నారు బాబా. ఇటీవల కాలంలో స్వామి చెప్పిన మాట. అందుచేత నామస్మరణ ద్వారా తరించాలని, చెయ్యగా చెయ్యగా 'నామి' గా నీవు మారతావని సత్యసాయి ఆనాటి నుంచి ఈనాటి వరకు 'నామస్మరణ' యొక్క విశిష్టతను గురించి బోధిస్తూనే ఉన్నారు. మనసు అనే తాళపు చెవిని దైవం వైపుకు త్రిప్పితే దైవాన్ని కొద్ది క్షణాలైనా ధ్యానించినట్లవుతుందని కూడా బాబా వచించారు.

నేనెవరు? అని ప్రశ్నించుకొని మనో బుద్ధి చిత్త అహంకారాదుల్ని ఇది కాదు, ఇది కాదు నేతి నేతి నేతి అనుకుంటూ ముందుకు సాగుతూ అసలు 'నేను'ను కనుగొనే ప్రయత్నంచేయడానికి సాధన చెయ్యాలి. ఆ సాధన ద్వారా ఆత్మను ఎఱగాలి అన్న పట్టుదలతో విశ్వంజీ సాధన చేసి అనుకున్న దానిని సాధించారు. ఆ విధంగా ఆత్మ స్వరూపులుగా, భగవత్ స్వరూపులుగా మారారు విశ్వంజీ. వారి రూపు గాంచినంతనే సద్గురువులుగా, జగద్గురువులుగా, మహాయోగిగా గోచరించుచున్నారు. "నీదు రూపు గాంచ నిజమెల్ల తెలిసేను". నీ స్వరూపాన్ని చూసి నిజమేమిటో తెలుసుకొని అంతరంగ సాధనలో ఒక్కొక్కమెట్టు పైకెక్కడానికి ప్రయత్నించాలన్న భావం ధ్వనిస్తోంది. సత్య, ధర్మ, శాంతి, ప్రేమల్ని ఆధారం చేసుకొని ఒక్కొక్క విలువను ఒక్కొక్క మార్గమనుకుని ఆ మార్గాన్ని అనుసరిస్తూ దానిని సాధించ గలిగితే అదే మానవుడు సమాజానికి చేసే సేవగా భావించవచ్చు. ఎవరికి వారు శాంతిని అనుభవిస్తూ ప్రశాంత చిత్తంతో, నిష్కళంకమైన హృదయంతో ఆవిష్కరించుకొని ఇతరులకు అదే మార్గాన్ని సూచిస్తూ ఒడిదుడుకులకు గురికాకుండా ప్రశాంత చిత్తంతో మెలగడానికి తగిన మెలకువల్ని బోధించడమే శాంతి సాధనగా భావించాలి. "శాంతి బయట ప్రపంచంలో చిక్కేది కాదు. మన హృదయంలోనే ఉంది. హృదయంలో అంతర్దృష్టిని అలవరచుకొన్నప్పుడే శాంతి మనకు లభిస్తుంది.

విద్య, గుణము, బలములో శాంతి లేదు. ప్రేమ, త్యాగములలోనే శాంతి ఉంటుంది" – బాబా (1983 స.సా.)

అందుచే సత్యసాయి నిజతత్త్వాన్ని ఎఱగాలంటే ఎవ్వరికీ సాధ్యం కాకపోయినా, వారి బోధల ద్వారా, లీలల ద్వారా భగవతత్త్వాన్ని గుర్తించి ఆచరించగలగడమే విశేషముగా భావించి ముందుకు సాగాలి.

**మౌనమెంత నీవు మనసున పెంచిన**
**మనసులోన శక్తి మహిమ నేర్చు**
**మహిమ దెలియ మాయ మటుమాయమౌనురా**
**శాంతి ప్రేమదాయి! సత్యసాయి!** (శాం॥ప్రే॥110)

మౌనసాధన వలన మనస్సు శక్తివంతమౌతుందంటారు పెద్దలు. ఎంత మౌనాన్ని పాటిస్తే అంత శక్తి పెరుగుతుందట! బాహ్యంగా మౌనాన్ని పాటించడమే కాకుండా, అంతరంగం మౌనమందిరంగా మారి మౌనవ్రతానికి దోహదపడ గలదని చెప్పవచ్చును. మనస్సు అటు, ఇటు, పరుగులెత్తకుండా ఒక కేంద్రంలో స్థిరంగా నిల్పడానికి ధ్యానం చేయడం ప్రధానమైన విషయమని బోధించు చున్నారు. బాహ్యంగా చాలా మంది వారానికొకరోజు మౌనవ్రతాన్ని పాటించే నియమాన్ని క్రమం తప్పకుండా ఆచరిస్తుంటారు. కాని, బాహ్యంగా మౌనాన్ని పాటిస్తూ అంతరంగం అంతులేని ఆలోచనలతో నిండి ఉంది భౌతికాన్ని చింతిస్తూ కాలం గడపితే అది మౌనవ్రతమనిపించుకోదు. ఈ విషయాన్నే అధ్యాత్మతత్త్వవేత్తలు సత్సంగ సభలలో పదే పదే వక్కాణిస్తున్నారు. అందుచేత ప్రప్రథమంగా అంత రంగాన్ని నిర్మలంగా ఉంచుకుందుకు, తగిన సాధన చెయ్యాల్సిన అవసర మున్నది.

హితంగా, మితంగా మాట్లాడడం అభ్యాసం చెయ్యాలంటారు బాబా. "అతిభాష మతిహాని; మితభాష మతిహాయి" అన్నారు బాబా. అతి భాష వలన కొన్ని సమయాలలో అనేక ఇబ్బందులు కలుగుతాయి. మానవుడు భుజించే ఆహారం మొదలుకొని, సంభాషణ వరకు జాగరూకత వహించి మితమును పాటించని యెడల అనేక కష్టనష్టములకు గురి కావలసి ఉంటుంది. అతిగా చర్యలు చేయడం కూడదన్న విషయం కూడా "అతి సర్వత్రా వర్జయేత్" అన్నచిన్న

వాక్యంలో చెప్పబడింది. అతి వలన మది నెమ్మది చెందదు. ప్రశాంతత కోల్పోతుంది. కాబట్టి అతి ఏ విషయంలోనూ కూడదన్న విషయం ఇక్కడ చెప్పబడింది.

మితంగా హితంగా తినడం, మితంగా హితంగా మాట్లాడడం అలవరచు కొన్న మానవుడు ప్రశాంత చిత్తంతో అధ్యాత్మ సాధనలో ముందడుగు వేయగలుగు తాడు. బాహ్యంగా మౌనవ్రతాన్ని అభ్యాసం చెయ్యడమే కాదు. అంతరంగంలో మనసు అనేకరకాలయిన ఆలోచనలతో నిరంతరం సతమతమవుతుంటే అది మౌనం కాదంటారు మహాత్ములు. అభ్యాసం వలన బాహ్యంగా మౌనం అలవడితే, ఆంతరంగికమౌనంగా మారే స్థితి వలన మనస్సు శుద్ధమౌతుంది. వాక్ శుద్ధి లభిస్తుంది. మనసు యొక్క శక్తి చాలా గొప్పది. మనస్సులోని మంచి భావాలు, మంచి ఆలోచనలు, మనస్సును పవిత్రం చేస్తాయి. మనస్సు పవిత్రమై, అంతశ్శుద్ధి సాధించినంత మాత్రాన సరిపోదు. భగవంతుణ్ణి దర్శించాలంటే మాయ తెరలు తొలగాలి. ఆ మాయ తెరలు తొలగడానికే మహాత్ములు సాధన చేత శోధించి మహాయోగులైనారు. అటువంటి కోవకు చెందిన మహాయోగి విశ్వం జీ. ఈ శతకాన్ని రచించి ధన్యత చెందారు. భగవంతుడి మహిమ తెల్సుకోవడానికి మాయను మటుమాయం చేసుకుని అనుకున్న దానిని సాధించి ఆత్మసాక్షాత్కారం పొంది సర్వజ్ఞత్వాన్ని సర్వవ్యా పకత్వాన్ని సమస్త ప్రపంచానికి వెల్లడియగునట్లు ఈనాడు దర్శనమిస్తున్నారు విశ్వయోగి. ఆ మౌన సాధనలోనే మహిమలు చేశారు. భగవత్ సంబంధమైన, భక్తి భావంతో కూడిన ఆలోచనతో హృదయాన్ని నింపుకొని, బాహ్యంగా వీలైనంత వరకు మౌనంగా నుండటం వలన నిరంతర సాధన వలన వారి వాక్కు వేద వాక్కుగా మారి ఎందరెందరి సమస్యలనో తీర్చినది.

తనకు ఏ కోరికలు లేవు. భౌతిక వస్తువులపట్ల ఆసక్తి తక్కువ. పుట్టపర్తి బాబా దర్శనానికేగినప్పుడు కూడా వారేమి ఆ అవతారమూర్తిని కోరలేదు. ధ్యానం చేశారు. తపస్సు చేశారు. తాపసి వలె వేషం వేసుకొని తరించే విధంగా జీవిత పరమావధి ఏమిటో మార్గదర్శనం చెయ్యవలసిందిగా అలమటించారు. ఆర్తితో ప్రార్థించారు. మాయ తెరలను తొలగించుకొనే మార్గం కొరకు

అన్వేషించారు. చిట్టచివరకు దానిని సాయి అనుగ్రహం వలన, పరమగురువుల అనుగ్రహం వలన పొందినారు. సద్గురువై నిలచి ఈనాడు సాయి బోధలతో బాటు తన బోధలు కూడా సర్వజగత్తుకు చాటి చెప్పుచున్నారు.

**ఆలుబిడ్డలంచు అలమటించగనేల?**
**ఆస్తుపాస్తులంచు - అలజడేల?**
**చివరికాలమందు చిక్కులోన మునిగేవు**
**శాంతి ప్రేమదాయి! సత్యసాయి!** (శాం॥ప్రే॥86)

ఆలు బిడ్డలు, ఆస్తిపాస్తులు, నేను – నాది అన్న అహంకార మమకారాలతో పెనవేసుకొన్నమానవ జీవితం చివరి రోజులలో చిక్కులు పాలవుతుంది సుమా! అని శ్రీ విశ్వం.జీ ఈ పద్యంలో. కేవలం భౌతిక సుఖాలే జీవిత పరమావధి అని భావిస్తూ, దైవనామం జోలికే పోకుండా, అహంకారంతో విర్రవీగే మానవాళిని హెచ్చరిస్తున్నారు. శ్రీ శంకరాచార్యుల వారు భజగోవిందంలో బోధించిన విషయానికి అనుగుణంగానే ఇక్కడ ఈ పద్యం విశ్వంజీ చెప్పారు.

**"కాతేకాంతా? కస్తే పుత్రః**
**సంసారోయమ తీవ విచిత్రః**
**కస్యత్వంకః కుత ఆయాతః**
**తత్వం చింతయ తదిహభ్రాతః**

దీనినే తెలుగులో బాబా ఈ విధంగా అనువదించారు.

**ఎవతె భార్య; ఇంకెవరో బిడ్డడు?**
**ఎంత విచిత్రమో ఈ సంసారము**
**ఎవరివాడ? నెవ్వర?నెటు వచ్చి ఆ**
**తత్త్వమిక్కడే తమ్ముడ తెలియర.**

"ఎవరు భార్య? ఎవరు బిడ్డలు ? ఈ సంసారము ఎంత విచిత్రం. నీవు ఎవరి వాడవు? ఎచట నుండి వచ్చితివి? ఈ విధంగా విచారణ సలిపి అసలు రహస్యం తెలుసుకో. (సశేషం)

***(కీ.శే. వి. రత్నమోహిని రచించిన విశ్వ హృదయార్చన నుండి సేకరణ)***

# ఆత్మబంధువు

## విశ్వగురుచరితామృతం

(గత సంచిక తరువాయి)

మహారాజ్ అసలు పేరు దత్తాత్రేయ వాడీకర్ గారు. "వాడీకర్" అసలు పేరుకు చివర ఏ వూరికి అతడు చెందినవాడో తెలియజేసే పదం చేర్చి చెప్పటం ఒక ఆనవాయితి. ఆ సాంప్రదాయం అనుసరించి నరసోబావాడీకి చెందిన "దత్తాత్రేయ" అనే పేరున్న మహారాజ్‌ను "దత్తాత్రేయ వాడీకర్" అని పిలిచేవాళ్ళు. ఆ పేరే ఆయనకు స్థిరపడింది. కర్ణాటక దేశానికి చెందిన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. తండ్రిగారు నరసోబావాడీలో దత్తమందిర పూజారిగా ఉంటూ ఉండేవారు. దత్తాత్రేయ వాడీకర్ గారు ఆంగ్ల విద్యలో పట్టభద్రులైనప్పటకి, వంశపారంపర్యంగా వస్తున్న వేద విద్యనభ్యసించి, శ్రీపాద శ్రీవల్లభులు మాదిరిగా వైరాగ్యం కలిగి, వివాహం చేసుకోకుండా, తల్లిదండ్రుల ఆజ్ఞ తీసుకొని దేశపర్యటన చేశారు. అనేక పుణ్యక్షేత్రాల్లో తీవ్రాతితీవ్రంగా తపస్సు చేశారు. దత్తాత్రేయావతారంగా అశేష ప్రజానీకం చేత సంభావించబడుతున్న సమర్థ సద్గురు శ్రీ శ్రీధరస్వామి మహారాజ్‌గారి వద్ద దత్తమంత్రాన్ని ఉపదేశం పొందారు. మహారాష్ట్ర దేశంలోని సజ్జనగడ్‌లో కొంతకాలముండి, గురు శుశ్రూష చేసి, గురువుగారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. వారి తపస్సు సిద్ధించి దత్తాత్రేయ సాక్షాత్కారం లభించింది. మంత్రసిద్ధి కలిగింది. ఎన్నో సిద్ధులు వారికి కైవసమయ్యాయి. ఆయన ఒకచోట స్థిరంగా ఉండక, ఎప్పుడూ దేశ పర్యటన చేస్తూ ఉండటం వల్ల ఆయన ఎక్కడున్నారో ఆచూకి తెలుసుకోవటం శిష్యులకు కష్టమౌతుండేది.

మహారాజ్ జడ్చర్ల వదలి వెళ్ళి ఏడు సంవత్సరాలైంది. ఆయన దేశసంచారం చేస్తూ, పుణ్య క్షేత్రాలు దర్శించుకొంటూ హరిద్వార్ వెళ్ళారు. అక్కడ ఆయన గంగానదిలో స్నానం చేస్తుంటే 'జడ్చర్ల వెళ్ళు' అని ఆయన్ను దత్తప్రభువు ఆజ్ఞాపించారు. వెంటనే ఆయన డబ్బాల్లో, సీసాల్లో గంగా జలం

నింపుకొని, వాటిని మూడు సంచుల్లో పెట్టుకొని, అవి తీసుకొని జద్చర్ల వచ్చారు. ముందుగా దత్తమందిరానికి పోయి, స్వామి వారికి నమస్కరించి అక్కడి పూజారి అంబాదాసు గారి కొడుకు "బాలు"ను వెంట దీసుకొని శర్మగారింటికి వచ్చారు. అప్పుడు రాత్రి ఏడు, ఏడున్నర కావస్తున్నది. శర్మగారు ఇంట్లో లేరు. సాయిభజనకు వెళ్ళారు. "ఆయన భజనకు వెళ్ళారు. వచ్చే వేళైంది. కూర్చొండి" అంది కమలమ్మగారు మర్యాదగా. బాలు ఆమెను చూచి "గుర్తు పట్టలేదా అత్తమ్మా! మహారాజ్!" అన్నాడు. ఆ మాట వినంగానే ఆమెకు ఆనందం పెల్లుబికింది. ధారాపాతంగా కన్నీళ్లు కారసాగాయి". "గుర్తు పట్టలేదు మహారాజ్" అంటూ ఆయన కాళ్ళమీద పడింది. మహారాజ్ ఆమెను చూచి చిరునవ్వు లొలకబోశారు.

మొదటిసారి వచ్చినప్పుడు మహారాజ్ చామనఛాయతో, సన్నగా ఉండేవారు. ఆయనతో మాట్లాడాలంటే అందరికీ భయం వేసేది. ఆయన కట్టుకొనే లుంగి మాసిపోయి ఉండేది. ఏడేళ్ళ తరువాత ఈ రెండవసారి వచ్చినప్పుడు ఆయన కొంచెం వొళ్ళు చేశారు. వొంటికి రంగు వచ్చింది. తెల్లని అడ్డ పంచె కట్టి, లాల్చీ వేశారు. మూర్తీభవించిన బ్రహ్మతేజస్సులా వెలిగిపోతున్నారు. మొదట్లో వారిది సాధనదశలోని వేషమైతే, ఈ రెండోది సిద్ధదశలోని వేషంగా తోచేది చూచే వాళ్ళకు.

శర్మగారికి మహారాజ్ వచ్చిన విషయం తెలియగానే ఇంటికి వచ్చి, ఆ గురుమూర్తి పాదపద్మాలకు ఆనందాశ్రువులు జాలువారుస్తూ భార్యాసహితంగా సాష్టాంగ నమస్కారం చేశారు. తమ కుమారులైన "దత్తు"ను, "సాయి"ని ఆయన పాదాలపై పడవేశారు.

మీ పూర్వీకుల్లో గంగాస్నానం ఎవరు చేసి వచ్చారు?" అని అడిగారు మహారాజ్ శర్మగారిని. ఆయన తమ తండ్రిగారు కాశికి వెళ్ళి వచ్చిన విషయం చెప్పారు. అది విని మహారాజ్ మీ నాన్నగారు సామాన్యులు గాదు. గురుదేవులు శ్రీ దత్తాత్రేయ వాడీకర్‌గారు ఆంజనేయులుగారి పూర్వజన్మ వృత్తాంతం కొంతవరకు శర్మగారికి చెప్పటం జరిగింది. ఆయన చెప్పింది నిజమేనని నమ్మటానికి వీలుగా శర్మగారికి కొన్ని అనుభవాలు జరిగాయి.

ఒకసారి ఆయన తీర్థయాత్రలకు వెళ్ళినప్పుడు, తండ్రిగారి పితృతిథినాడు యాధృచ్ఛికంగా గాణగాపురంలో ఉండటం జరిగింది. ఒక కోతి వచ్చి ఆ పిండం తీసుకుంటూ ఉండటం ఆయనకు కనిపించింది. తమ తండ్రిగారు ఆంజనేయులు కాబట్టి ఆ రూపంతోనే వచ్చి, పిండాన్ని స్వీకరించి ఉంటారని శర్మగారు అనుకొన్నారు. ఆ తర్వాత కొన్నాళ్ళకు ఆయనకు వరంగల్ ట్రాన్స్‌ఫర్ అయింది. వరంగల్‌లో ఆయన ఉంటున్నప్పుడు ఒకరోజు వాళ్ళ నాన్నగారు కనిపించి "భీమానది పుష్కరాలు వస్తున్నాయి. నేను గాణగాపురం వస్తున్నాను. అక్కడకు వచ్చి పుష్కరాలు పెట్టు!" అని ఆజ్ఞాపించినట్లు దృష్టాంతమైంది. ఆ సమయానికి సకుటుంబంగా గాణగాపురం వెళ్ళారు. తీరా శర్మగారు గాణగాపురం పోయి పుష్కరాలు పెట్టాలన్న ఉద్దేశాన్ని అక్కడి పూజారి శ్రీదత్తాత్రేయ శంకర్‌భట్ గారితో చెబితే "మీ ప్రాంతంలోనే గాని ఇక్కడ పుష్కరాలు పెట్టే ఆచారం లేదు - పుష్కర స్నానం చేయటం మాత్రం ఉంది" అని అన్నారాయన.

(సశేషం)

**(కీ॥శే॥ కె.నరసింహ, ఐ.పి.ఎస్. రిటైర్డ్ గారు సంకలనం చేసిన 'ఆత్మబంధువు' నుండి సేకరణ)**

**గమనిక**

చందాదారులు తమ సభ్యత్వాన్ని సకాలంలో పునరుద్ధరించుకోవాలి. తమ రచనలను, చందాను (మనీ ఆర్డరు ద్వారా కాని, బేంకు చెక్కు ద్వారా కాని) ఈ దిగువ అడ్రసులకు **విశ్వమాన సమైక్యతా సంసత్** (Viswamanava Samaikyata Samsat) 'విశ్వమందిరం', 3వ లైను, కృష్ణనగర్, గుంటూరు – 522 006. వెబ్‌సైట్ : www.viswaguru.com లేక పి. రామగోపాలరావు (P. Ramagopala Rao), 3-5-1092/2, వెంకటేశ్వర కాలనీ, నారాయణగుడ, హైదరాబాదు - 500 029, Phone : 040-24755674. పంపవలెను. K.K. Gupta, Cell : 9848414585, kkguptaca@gmail.com ఇదే అడ్రసుకు 'విశ్వసూక్తము' అందని చందా దారులు తెలుపవలెను.

# నిత్యజీవితములో ఆధ్యాత్మిక సాధన

- రాయప్రోలు మన్నారు కృష్ణారావు

ముందు సాధన అంటే ఏమిటో చూద్దాము. "సాధనమున పనులు సమకూరు ధరలోన" అని అన్నారు సత్యసాయి. నడవటము సాధన వల్లనే నేర్చుకున్నాము. మాట్లాడటము సాధన వల్లే నేర్చుకున్నాము. అలాగే ఆధ్యాత్మికత కూడా సాధన ద్వారానే పొందాలి. ఇది ఎక్కడ్నించో, పైనించో వూడిపడదు. ఆధ్యాత్మికతను ఎలా సాధించాలి? ఎలా పొందాలి? ఎలా అనుభవిచాలి? స్వామి చెప్తారు. "Start the day with God, Live the day with God, end the day with God, God is love and love is God. బాలవికాస్ పిల్లలకి చెప్తారు. "కరాగ్రేవసతే లక్ష్మీ" లాంటి ప్రార్థనలతో నిద్ర లేపండీ అని. నిద్ర లేవగానే ''సుషుప్తిమాతా'' అనే శ్లోకంలో. ఈ రోజు నేను ఎవ్వరిని బాధించకుండా, ఎవర్ని నా వాక్కులచే కించపరచకుండా అనుగ్రహించు స్వామి" అనే ప్రార్థన చేయాలి. ప్రార్థనకి అనుగుణంగా జీవించాలి. ఈ రోజు మనకు భగవదనుగ్రహము వల్ల ప్రాప్తమైనది అని భావించాలి. పడుకునేటప్పుడు. "ఓ స్వామీ; నీవు అనుగ్రహించిన ఈ రోజును నేను, నీవు యిష్టపడేటట్టు చేసి గడపగల్గాను. యింక నన్ను నిద్రలోకి ఉపక్రమింపచేయి పరమాత్మా!" అని ప్రార్థించాలి - యిది జీవితములోని భాగము. ఆధ్యాత్మికత అంటే ఒంటికి వేసుకునే చొక్కా కాదు. ఇంటికి రాగానే తీసి కొక్కానికి తగిలించటానికి. ఆధ్యాత్మికత పూజా గదికి పరిమితమైనది కాదు. ఆధ్యాత్మికత భజన చేసే సమయానికో, సత్సంగములో వున్నంత సేపు మాత్రము ఆచరించేది కాదు. జీవితమంతా, నీ శ్వాస వున్నంత వరకు ఈ ఆధ్యాత్మికత నీలోనే వుండాలి.

దీనికి తగ్గ సాధన నిరంతరం చేస్తూనే వుండాలి. సత్యసాయి దీనికి కొన్ని ఉదాహరణలు చెప్పారు. నీవు యిల్లు వూడ్చేటప్పుడు నా హృదయములో వున్న మాలిన్యాన్ని తీసివేస్తున్నాను అని వూడవాలి. అలాగే కూరగాయలు కోసేటప్పుడు నాలో వున్న కామక్రోధాలను కత్తితో కోస్తున్నాను అని కోయాలి. చపాతీలు ఒత్తేటప్పుడు నా హృదయాన్ని విశాలపరచుకుంటున్నాను అని ఒత్తాలి. ఈ ఐదు వేళ్లలాగా కుటుంబములోని సభ్యులు, సాయీ కుటుంబంలోని సభ్యులు కలిసి మెలిసి ప్రేమతో పనులు చేయాలి అని స్వామి చెప్పారు. మనకి నూతనంగా

ఏ ఆధ్యాత్మిక సాధన అక్కర్లేదు – స్వామి చెప్పినది చేస్తే చాలు. మనకు నవసూత్ర నియమావళి ఉంది. అందులో కర్మయోగము, భక్తియోగము, రాజయోగము అన్నీ వున్నాయి. మనము దీక్షా బద్ధులమై అది చేస్తామని, స్వామి ముందు ప్రమాణము చేసి వచ్చాము. అది చేస్తే చాలు మన నిత్యజీవితములో యింక కావలసినది ఏమీ వుండదు.

జీవితము, మనకు భగవంతుడిచ్చిన గొప్పవరము. ప్రత్యక్ష భగవానుడైన సాయీశ్వరుని దర్శించగల్గటము, ఈ కుటుంబములో చేరి, వారు చెప్పినది ఆచరించటానికి ప్రయత్నించటం, యింతకన్నా జీవితానికి ఏ సార్థకత వుండదు. మనము ఒక అడుగు స్వామి వైపు వేస్తే వారు అనేకసార్లు చెప్పారు "పదికాదు, నూరు అడుగులు మీవైపు నేను వేస్తాను" అని; పూజలు చేయండి, భజనలు చేయండి సత్సంగాలలో పాల్గొనండి అది చాలదు. పాత్రను పరిశుద్ధముగా ఉంచుకోవాలి. కామక్రోధములు అనే పిశాచాలు మనకు తెలియకుండానే మనలో చేరిపోతాయి. దానికి తోడు మమకారము, అహంకారము స్నేహితులలాగా మనలో యిమిడిపోతాయి. ఇక మదము, మాత్సర్యము వాటికి తోడు అవుతాయి. యింక చిల్లుపడుతోంది. లేక చిలుముపడుతోంది. అట్టి పాత్రలో ఏదీ యిమడదు, ఏదీ నిలవదు. కాబట్టి దాని కోసము కూడా భగవంతుణ్ణే ప్రార్థించాలి. రావణాసురుడికి 64 విద్యలు వచ్చు. రాముడికి 24 విద్యలే వచ్చుట. ఎందుకు కాల్చునా రావణాసురుడి విద్యలు అధిక సంపన్నుణ్ణి. అధిక విద్యావంతుణ్ణి కావాలని కోరుకోవద్దు. మనము ఏమీ కోరుకోవద్దు – ఆయుష్షువున్ననాళ్లు నల్గురు మెచ్చే రీతిలో భగవంతుడు ఆదరించే పద్ధతిలో మన నిత్యకృత్యము, ఆధ్యాత్మిక మార్గములో పయనించుదుము కాక. ఈ రోజు బాగా గడిస్తే జీవితం అలాగే గడిచిపోతుంది. ఏ రోజుకు ఆ రోజుకు ఏమి కావాలో భగవంతుడే ప్రసాదిస్తాడు. పెద్ద ప్రణాళికలు మనకు వద్దు. ఆధ్యాత్మికతతో మన నిత్య జీవితము నిండిపోవాలి. God First, God in the Middle, God in the end, God always. దైవచింతనతో, దైవారాధనతో, దైవజ్ఞానముతో, దైవ స్ఫూర్తితో దివ్యత్వానికి పయనిస్తూ మన నిత్యజీవితాన్ని, ప్రతిరోజూ, ప్రతి ఘడియ, ప్రతి గంట, ప్రతి నిముషము ప్రతి సెకండును గడుపుదుము గాక! దీనికి పరమాత్మను అయిన ఆ సాయీ భగవానుడు అంతర్యామియై మనకు సహాయపడును గాక.

**"త్యజ దుర్జన సంసర్గం**
**భజసాధు సమాగమం**
**కురు పుణ్యమహోరాత్రం**
**స్మర నిత్య మనిత్యతాం"**

నా ఉద్దేశములో యింతకన్నా "Spirituality in Daily Life" నిత్య జీవితములో ఆధ్యాత్మికత సాధన ఏమీ లేదు.

---

# గీతమంజరి

తే. వీచుచున్నది వాయువు విసువు లేక
వెలయుచున్నాఁడు సూర్యుడు విరతి లేక
తిరుగుచున్నది ధారుణి తెంపు లేక
విశ్వహితకారి కెన్నఁడు విసుగు లేదు

ఒక్కచోఁ బుట్టి పెరుఁగుచు నున్న నేమి
యెవరి గుణములు వారివె యెంచి చూడ
ముత్యములు పుట్టునట్టిసముద్రమందె
నత్తగుల్లలుఁ గూడ జన్మమును గనవె

లోభి యెల్లెడఁ జరియించి లోకమందు
ధనముఁ గూర్చి యన్యల కిచ్చి తనువు వుడుచు
తేనెటీఁగ పువ్వుల వ్రాలి తేనెఁ గూర్చు
నాఫలం బెల్ల మానవుం డనుభవించు

ఉన్నతస్థానమున నిల్ప నుత్తముఁడగు
నధమపదవి నిల్పిన నరుం డధముఁ డగును
బట్ట లుదికినశిల చాకిబండ యగును
దేవళంబున నిడి కొల్వ దేవుఁ డగును.

(కీ॥శే॥ చిలకమర్తి లక్ష్మీనరసింహము గారు రచించిన
'గీతమంజరి' నుండి సేకరణ)

# సత్యసాయి చరితామృతం

(నాలుగవ భాగం)

బాబాకు నాటకాల పట్ల ఉన్న అనురక్తిని గురించి కొంత తెలుసు కుందాము. బాబా తరగతి ఉపాధ్యాయులైన తమ్మిరాజు గారు ఒక సారి 12 ఏండ్ల వయస్సుమాత్రమే ఉన్న బాల బాబాను తెలుగులో ఒక నాటకాన్ని రచించ మని అడిగారు. వెంటనే బాబా ఎంతో ఉత్సాహంతో నాటకాన్ని రచించడంలో పూర్తిగా మునిగిపోయారు. బాబా రచించిన నాటకం అద్భుతైన విజయాన్ని సాధించింది. ఈ విజయానికి రెండు కారణాలున్నాయి – ఒకటి నాటకంలో ముఖ్య పాత్ర – హీరో – చిన్న పిల్లవాడు. నాటకంలో ఆ పాత్రను బాబాయే పోషించారు. రెండవది నాటకం యొక్క ప్రధాన విషయం అనాదిగా ఉంటున్న మానవుని కపటస్వభావం. నాటకం యొక్క శీర్షిక 'చెప్పినట్లు చేస్తారా?' అన్నది. ఇది 'మనం బోధించేదాన్ని మనం ఆచరిస్తామా?' అన్న ప్రశ్నను సూచిస్తున్నది.

అన్నగారైన శేషమరాజు గారికి ఉరవకొండకు బదిలీ అయింది. తనతో పాటు సత్యను కూడా తీసుకొని వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. అ కారణంగా బాల బాబా చదువు ఉరవకొండలో కొనసాగింది. బాలుడైన బాబా యొక్క అధ్యాత్మిక, మహోన్నత మరియు అతి నిగూఢమైన పరిణామానికి ఉరవకొండ సాక్షిగా నిలిచింది. ఈ పరిణామం మానవాళి యొక్క గతి విధులనే మార్చి వేసింది.

## ఉరవకొండలో సంభవించిన నిగూఢ సంఘటనలు

విలువైన వస్తువులను పోగొట్టుకున్న వాళ్ళు చాలామంది వాటిని గురించి తెలుసుకుందుకు సత్య వద్దకు వచ్చేవారు. అప్పటికే బాల బాబాకు ఏ వస్తువు ఎక్కడ ఉందో తెలిపే అంతర్దృష్టి ఉండేది. వస్తువులు ఎవరి వద్ద ఉన్నాయో వారి నామాలలోని మొదటి అక్షరం, చివరి అక్షరం తన స్నేహితులకు తెలిపి, ఆ వస్తువులను ఏ విధంగా వారి నుండి పొందవచ్చునో వారి ఊహకు వదిలే వాడిని అని బాబా అంటుండే వారు. ఆ రోజు 1940 మార్చి 8 తేదీ, బాబాను ఒక పెద్ద నల్ల తేలు సంధ్యాసమయంలో కుట్టిందన్న వార్త ఊరు మొత్తాన్ని

కలవరపెట్టింది. కాని సత్య మాత్రం ఏమీ జరగనట్లే, ఎట్టి బాధ లేకుండా ఆ రాత్రి సుఖంగా నిద్రపోయారు. అందరు ఊపిరి పీల్చుకున్నారు. కాని మర్నాడు సాయంత్రం సత్య అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి కట్టె లాగా బిగుసుకుపోయారు. మాటలేదు, శ్వాస నెమ్మదించింది. శేషమరాజు పిలిపించిన డాక్టరు వచ్చి ఒక ఇంజెక్షన్ ఇచ్చి సీసా ఒకటి వదిలి పెట్టి వెళ్ళిపోయాడు. ఆ రాత్రంతా సత్య స్పృహ లేకుండా గడిపారు. మర్నాడు మరొక సారి డాక్టరు వచ్చి సత్యను పరీక్షించి అంతా బాగానే ఉంది భయపడవలసిన పని లేదని చెప్పి వెళ్ళాడు. యథార్థానికి సత్యకు స్పృహ లేకపోలేదు, మరింత ఎక్కువ స్పృహతో ఉన్నారని సూచించే సంఘటన ఆ రాత్రి సంభవించింది. బాలుని పరిస్థితి చూస్తే ఏదో దుష్టగ్రహం ఆవహించినట్లుగా ఉంది, అందుకని దేవాలయంలో పూజ జరిపిస్తే మంచిదని కొంతమంది సలహా ఇచ్చారు. ఆ సలహాను పాటించి కొందరు వాలంటీర్లు దేవాలయానికి వెళ్ళి ధూప, దీప, నైవేద్యాలతో అర్చనలు జరిపించారు. కొబ్బరికాయను విగ్రహం వద్ద కొట్టి తమ భక్తిని చాటుకున్నారు. అది ముక్కలైంది. అంతవరకు స్పృహ లేనట్లే ఉన్న సత్య 'కొబ్బరి కాయ మూడు ముక్కలైంది,' అని అన్నారు. వాలంటీర్లు భగవంతునికి అర్పించిన ప్రసాదాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళి చూడగా బాబా చెప్పినట్లే కొబ్బరి కాయ రెండు ముక్కలుగా కాక మూడు ముక్కలై ఉంది. బాబా ఒకటి, రెండు రోజులలో లేచి తిరగడం మొదలుపెట్టారు. అక్కడ చేరిన వారికి బాబా ప్రవర్తన చాలా వింతగా తోచింది. తోటి పిల్లలతోటి, సోదర సోదరీలతోను ఆటపాటలలో కాలం గడపడం ముగిసిందని, తన అవతార విశేషాన్ని తెలియపరచవలసిన సమయం ఆసన్నమైనదని వివరించారు. తాను విషానికి, విషయానికి అతీతుడనని, మతపరమైన బంధాలు, ఇతర ప్రాపంచిక ఆకర్షణలు తనపై ఎట్టి ప్రభావం చూపవని విశదపరిచారు. ఇది ఇల్లా ఉంటే, శ్రీ శేషమరాజు పుట్టపర్తిలో ఉన్న తల్లిదండ్రులకు ఉరవకొండలో నెలకొన్న పరిస్థితులగురించి తెలియపరుస్తూ ఉత్తరం వ్రాసారు. సత్య ఎవరితోను మాట్లాడడం లేదని, అతికష్టం మీద భోజనం తినిపించగలుగుతున్నామని, చాలా సమయం నిశ్శబ్దంగా ఉంటూ అప్పుడప్పుడు అకస్మాత్తుగా పాటలు పాడడం, పద్యాలు చదవడం, అత్యున్నతమైన వేదాంత తత్త్వాన్ని

బోధించడంలో నిమగ్నమై ఉంటున్నాడని తన ఉత్తరంలో తెలియజేశారు. కారణాంతరాలవల్ల, ఊహించని ఇబ్బందులవల్ల ఒక వారం వరకు సత్య తల్లిదండ్రులు ఉరవకండ చేరుకోలేకపోయారు. దానికి కారణం తెలియని శ్రీ శేషమరాజు పుట్టపర్తికి విషయం తెలుసుకురమ్మని మనిషిని పంపాలని అనుకున్నాడు. సత్య అభ్యంతరం చెబుతూ అర్ధగంటలో వాళ్ళు ఇక్కడ ఉంటారని అన్నారు. అన్నట్లే వాళ్ళు సరిగ్గా ముప్ఫై నిమిషాలలో అక్కడకు చేరుకున్నారు. సత్యపరిస్థితిని చూసిన తల్లదండ్రులకు ఏ చేయాలో పాలుపోలేదు. సత్య చాలా వింతగా మాటలాడడం, పాటలుపాడడం తల్లిదండ్రులను ఎంతగానో కలవరపెట్టింది. సత్య ప్రవర్తన అత్యంత నిగూఢమైనదే కాక, దాని రహస్యం ఎవరికి అర్థం అయ్యేది కాదు. అక్కడ ఉన్నవారిలో ఎవరో ఊళ్ళో దుష్టగ్రహాలను తరిమికొట్టి సత్యను ఆరోగ్యవంతుణ్ణి చేయగలిగిన మాంత్రికుడు ఉన్నాడని, అతని ముందు ఏ దెయ్యము తోకాడించలేదని, సత్యను ఆరోగ్యవంతుణ్ణి చేసి, అందరి పిల్లలువలెనె పాఠశాలకు వెళ్లి చదువు కొనసాగించేటట్లు చేయగలడని అన్నారు. పిలిపించగా ఆ మాంత్రికుడు అక్కడకు వచ్చాడు. అతని ఆకారం చాలా భయంకరంగా ఉంది. (సశేషం)

**గురూపదేశములు**

మాయ అనగా నీటి గుంటలో తేలియుండు నాచు మొక్కల వంటిది. ఈ నాచును దూరముగా తోసివేసినా మరల వచ్చి చేరుచునే యుండును. అట్లే వేదాంత విచారము, సజ్జనసాంగత్యము చేయునంత కాలము సమస్తము నిష్కళంకముగా ఉన్నట్లు కనిపించును. కాని వెనువెంటనే విషయ వాసనలు మిమ్ముల నావరించును. మలినమైన నీటిలో సూర్యచంద్రులయొక్క ప్రతిబింబము స్పష్టముగా గోచరము కానేరదు. ఆ విధముగనే మాయ యను తెర తొలగనంతవరకు, అనగా 'నేను, నాది' అను బుద్ధి నశింపనంతవరకు సరిగా పరమాత్మ సాక్షాత్కారము లభించదు.

**- శ్రీ రామకృష్ణ పరమహంస**

# గాయత్రీ మంత్రము

## (సూర్యగాయత్రి) వేదగాయత్రి, సర్వదేవి స్వరూపిణి

**డా॥ జె.బి. వెంకటరావు**

(గత సంచిక తరువాయి)

భూః - భౌతిక ప్రపంచము. భూః అంటే అగ్ని. అగ్ని సారాంశము ఋగ్వేదము.

భూ - భౌతిక ప్రపంచము-అగ్ని-ఋగ్వేదము.

భువః - సూక్ష్మలోకము. భువః అంటే వాయువు. యజుర్వేదము.

భువః - సూక్ష్మలోకము - వాయువు - యజుర్వేదము.

సువః - స్వర్గము. స్వర్గలోకపు సారాంశమైన మనోలోకము ఆదిత్యుడు. సారాంశము సామవేదము.

సువః - స్వర్గము, మనోలోకము - సామవేదము.

ఋగ్వేద సారాంశము భూః, యజుర్వేద సారాంశము భువః, సామ వేదసారాంశము సువః.

కోశములు, మూడు లోకముల దేవతలను గురించి ఈ విధంగా చెపుతారు.

భూః - అగ్ని - అన్నమయ కోశము.

భువః - వాయు - ప్రాణమయ కోశము

సువః - వాయు - మనోమయ కోశము

బుద్ధి విజ్ఞానమయ కోశమునకు సంబంధించినది.

ఆనందమయ కోశమునకు అధిదేవత సూర్యదేవుడు.

### త్రికాలగాయత్రి

సూర్యోదయము - బ్రహ్మస్వరూపిణి - దేవత సరస్వతి - వాహనం హంస.

మధ్యాహ్నం – రుద్ర స్వరూపిణి – దేవతా దుర్గాదేవి – వాహనము ఎద్దు.

సంధ్యాసమయం - విష్ణు స్వరూపిణి - దేవతలక్ష్మి - వాహనం గరుడ.

**గాయత్రీ మంత్ర పఠనము వలన ప్రయోజనములు**

1. శరీర దారుఢ్యము కలుగుతుంది, రోగాల బారి నుండి రక్షిస్తుంది.
2. ఇంద్రియములను నిగ్రహిస్తుంది.
3. మనో నిగ్రహమును కలిగిస్తుంది.
4. వాక్కును పవిత్రం చేస్తుంది.
5. మానసిక సమస్థితిని కలిగిస్తుంది.
6. శాంతిని ప్రసాదిస్తుంది.
7. ఎరుకను, బుద్ధి వికాసమును కలిగిస్తుంది.
8. మనిషిన భగవంతుని వైపు మళ్ళిస్తుంది.
9. అంతరంగ పవిత్రతను, శాంతిని ప్రసాదిస్తుంది.
10. ఆనందాన్ని ఇస్తుంది.
11. మనిషికి నిర్భయత్వం వస్తుంది.

**గాయత్రీ మంత్రము – బుద్ధిప్రచోదనము**

“ఓ ప్రభూ! నా బుద్ధిని ప్రచోదనము చేయుము. ఆ విధంగా బుద్ధి ప్రచోదనం కావటం వలన నేను మంచి చెడులను, తప్పు ఒప్పులను తెలుసుకో గలుగుతాను. ఉత్తమమైనది ఏదో అధమమైనది ఏదో తెలుసుకోగలుగుతాను. ఆ విధంగా చీకటి నుండి వెలుగువైపుకు, అసత్యము నుండి సత్యము వైపునకు, మృత్యువు నుండి అమృతత్వము వైపునకు ప్రయాణించ గలుగుతాను” అంటూ గాయత్రీ మంత్రము పఠించేవాడు ప్రార్థిస్తాడు.

– సురేష్ శ్రీ భట్నాగర్

(సశేషం)

# 27-8-2018 నాడు వెస్ట్ ఫోర్డ్ సిఎటి వారు స్వామితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు

*ప్ర : సైన్సు, గణితం భోదిస్తున్న మీరు ఈ విధంగా ఎలా మార్పు చెందారు.*

***జ :*** సైన్సు నన్ను మతము గురించి, ప్రపంచంలోని మతముల గురించి, మానవాళి గురించి ఆలోచింపజేసింది. మనిషి శక్తివంతంగా, శాంతివంతంగా ఉండేలా మనం తయారు చేయాలి. ఈ అనంత విశ్వంలో అనేక నక్షత్ర కూటములు వున్నాయి. సౌర కుటుంబం వాటిలో ఒకటి. అందులో సూర్యుడు మరికొన్ని గ్రహములు వున్నాయి. సూర్యుడు చుట్టూ ఆ గ్రహములు తిరుగుతున్నాయి. భూమి ఆ గ్రహములలో ఒకటి. ఆ భూమి మీద అమెరికా, దానిలో బోస్టను నగరం, అందులో ఈ స్టూడియో, అందులో మనం ఎంత. ఈ భావం మనం గ్రహించితే అసూయ, ద్వేషం, శతృత్వం, క్రోధం ఇవేమీ ఉండవు. ఈ అనంత విశ్వముతో పోల్చి చూసుకుంటే మన పరిమాణం ఎంత అన్న విషయం అర్థం అవుతుంది. మతప్రవక్తల జీవితముల గురించి అధ్యయనం చేయాలి, వారు చరించిన మార్గమును అనుసరించాలి, వారిని నమ్మాలి. సమాజానికి సేవ చేయాలి. అది నా యొక్క ఉద్దేశం, నా ఉపదేశం. మనిషిని మతానికి, కులానికి అతీతంగా ఒక పరిపూర్ణ వ్యక్తిగా తయారు చేయాలి అని నా సంకల్పం. మతమును విడిచి పెట్టనక్కరలేదు. ఎవరి మతమును వారు అనుసరించాలి. ప్రేమ అన్నది ఇంటి నుండి, కుటుంబం నుండి ప్రారంభం కావాలి.

ఎవరి మతమును వారు ప్రేమించాలి. నీ భార్య పిల్లలను, అన్న దమ్ములను, అక్కచెల్లెళ్ళను, కుటుంబంలోని వారిని ప్రేమించాలి. ప్రేమ ఇంటినుండి ప్రారంభమై అనంత విశ్వం వరకు పెంచుకుంటూ పోవాలి.

# స్వామి విశ్వంజీ మహరాజ్ వారి జన్మదిన పండుగ వేడుకలు

నిరాకార బ్రహ్మము సాకారుడై అవతరించె
నామరూప రహిత లీలా వినోదుడైన దైవము

పుట్టినాడు గురువై పుట్టుకయేలేని పరమాత్ముడు
విశ్వంజీ మహరాజను నామమున ఈ పుడమియందు
అవనిలోని వారినెల్ల ఆనందింప జేయతలచి
విశ్వమానవ సమైక్యతకు వసుధైక కుటుంబ స్థాపనకు.

స్వామిని గాంచినంత గ్రహించిరి భక్తులెల్ల ఆదైవమే మన గురువని
భక్త కోటి కోరగ తన జన్మదిన వేడుకలజేయ

అనుమతించె స్వామి ఆశీస్సులనుచు
సంబరముగ చేయుచు వచ్చిరి జన్మ దినవేడుకలను

యధా విధిగ ప్రతిఏడు అందరు కలసి ఆనందంగా
మేలుకొలుపులు చెబుతు సుప్రభాతములు పలుకుచు
మంగళ స్నానాలు, కలశస్నానాలు, మంగళ వాయిద్యనాదాలు
వస్త్ర సమర్పణలు, మాలా అలంకరణలు, ఆభరణ ధారణలు
పాదసేవలు, షోడశోపచార పూజలు, మంగళ హారతులు
శ్రద్ధా భక్తులతో తనవితీర ఆచరిస్తూ పరవశించిపోతున్నారు ప్రతి ఏడు

స్వామి స్వయముగ చేయునట్టి యాగాలు హోమాలు
భక్తులతో చేయించెడు పూజలు వ్రతములు
ప్రముఖులను గౌరవించి చేసే సత్కారాలు సాహిత్య సాంస్కృతిక కలాపాలు
స్వామి వారి సందేశామృతముల వింటూ చూస్తూ పులకితలైపోతున్నారు
వచ్చిన వారెల్ల ఉత్సవాలు తిలకించే వారెల్ల పరమానందముగ
ప్రసాదాదులను బడసి స్వామి ఆశీస్సుల అందుకొని.

**'ఓం శ్రీ సాయిరాం గురుదేవ దత్త మంత్రము'** మరువకుండ మదిలో ధ్యానిస్తూ.

**– గూడూరు మల్లికార్జునుడు**